



## పశుగణన పారదర్శకంగా నిర్వహించాలి


వివరాలను అంతర్జాలంలో నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 26, అక్టోబర్ 2024 16 పేజీలు




2 లో..


# సాంకేతిక ఆధారంగా.. కొనుగోళ్లు

33 రకాల వంగడాలకు బోనస్

యంత్రంతో సన్నరకం ధాన్యం గుర్తింపు

ధాన్యం సంచులపై ప్రత్యేక కోడ్

ఇకపై రైతుల నుంచి ఐరిస్ సేకరణ

ప్రారంభిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు

సన్న, దొడ్డురకం ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

సాంకేతిక ఆధారంగా సన్న ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ సారి వానాకాలం సీజన్లో సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయి ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వము 500 రూపాయల బోనస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు ఒక్కొక్క కొనుగోలు కేంద్రానికి గ్రైన్ కాలిపర్ యంత్రాన్ని






2 లో..


# విధులు ఇక్కడ.... జీతాలు అక్కడ

ఆర్డర్లు లేవు, ప్రభుత్వ అనుమతి ఉండదు

జోరుగా ఉపాధ్యాయ అక్రమ డిప్యుటేషన్‌లు

విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి?

అధికారుల తీరుపై విద్యార్థి సంఘాల ఫైర్

చింతపల్లి,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ఉపాద్యాయుల డిప్యుటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారై ప్రభుత్వ ఉత్తర్వులను అపహాస్యం చేస్తోంది.మండల విద్యా వ్యవస్థ పని తీరుపై వరుస కథనాలు వార్త దినపత్రికలో ప్రచురితమైనా విద్యాధికారులు పట్టించుకోకపోవడంతో వారి తీరు విస్మయానికి గురిచేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యుటేషన్‌లు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను విద్యాధికారులు బేఖాతరు చేస్తున్నారు.ఇది రాజకీయ వత్తిడినా లేదా విద్యావ్యవస్థపట్ల నిర్లక్ష్యమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాద్యాయుల సర్దుబాటు చేస్తుంది.కానీ కొందరు తమకు అనుకూలంగా ఉంటేనే అక్కడ విధుల్లో చేరుతుండగా, మరి కొందరు తమకు అనుకూలమైన పాఠశాల కోసం నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ డిప్యుటేషన్‌లపై మండలాలు దాటి వస్తున్నారు.ఇంకొందరు ఉన్న పాఠశాలలో విధులు నిర్వహించకుండా వారి అనుకూలమైన ప్రదేశానికి పైరవీలతో వెళుతున్నారు.దీంతో విధులు ఒకచోట జీతం ఒక చోట అన్నట్లుగా మారింది ఉపాద్యాయ డిప్యుటేషన్ వ్యవహారం.ఇదిలా ఉంటే అసలు విద్యాశాఖే విద్యార్థుల అవసరాల కోసం

# ఫార్మా కంపెనీలపై.. ఎట్టకేలకు చర్యలు

## రూ.4.16కోట్ల జరిమానా





కాలుష్య వ్యర్థ రసాయనాలను యథేచ్ఛగా వదులుతూ కోరలు చాచిన విషనాగుల్లాంటి ఫార్మా కంపెనీలపై ఎట్టకేలకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చర్యలు తీసుకున్నారు.

వార్త వరుస కథనాలతో అధికారుల్లో కదలిక

8 కంపెనీలకు తాకీదులు జారీ చేసిన పీసీబీ

నోటీసులకు స్పందించిన మూడు కంపెనీలు

నవంబర్ 2లోపు చెల్లింపునకు గడువు

వార్త పత్రికకు సమీప గ్రామాల ప్రజల అభినందనల వెల్లువ


2వ పేజీలో...






వార్త ఎఫెక్ట్





భువనగిరి, ప్రభాతవార్త :

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడిన 8 కంపెనీలను గుర్తిస్తూ సదరు యజమాన్యాలకు భారీ మొత్తంలో జరిమానాలు విదించారు. సుమారుగా రూ.4.16కోట్ల మేర జరిమానాలు విధిస్తూ నవంబర్ 2వ వారం చెల్లించాలని

నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రజల ప్రాణాలకు హానీ కరమైన వ్యర్థాల విషయంలో మొద్దు నిద్రను నటించిన పీసీబీ అదికారుల బాగోతాలపై వరుస కథనాలతో ఉతికి ఆరేసిన కథనాలు వారిని ఉలిక్కిపడేలా చేశాయి. ఇన్నాళ్ళు వత్తాసు పలుకుతూ అట్టించుకున్న అవినీతి మరకలను చెరుపుకునేందుకు ఎట్టకేలకు పీసీబీ అధికారులు దిగి వచ్చారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఆగ్రహావేషాలకు గురికాక ముందే కళ్లు తెరిచి పరిస్థితి చెయ్యిదాటి పోకుండా వ్యవహరిస్తూ తాకీదులు జారీ చేశారు. తమ పాపాన్ని కడిగి వేసేలా ఫార్మా కంపెనీలకు చర్యలు తీసుకున్నారు. వార్త ప్రతికలో ప్రచురితమైన కథనాల్లో బాధ్యులైన కంపెనీలకు నోటీసులు జారీ అయ్యాయి.

# ఫార్మా కంపెనీలపై ఎట్టకేలకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

పీసీబీ అధికారులు గడువు విధించారు. వీటిలో తమ ఆటలు సాగవని అనుకున్న సదరు ఫార్మా కంపెనీలు జరిమానాలు చెల్లించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇందులో భాగంగా తాకీదులు అందుకున్న 8 కంపెనీలలో మూడు కంపెనీల యాజమాన్యాలు పీసీబీ అధికారులు విధించిన జరిమానా మొత్తాలను చెల్లించగా మిగతా ఐదు కంపెనీలు సగం మేర చెల్లించి కోరిన గడువు మేరకు నవంబర్ 2లోపు చెల్లించాల్సి ఉందేనంటూ పీసీబీ అధికారులు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఇదిలా ఉండగా ... యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్, భూధాన్‌పోచంపల్లి మండలాల్లోని ఫార్మా కంపెనీలు చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని ఫార్మా కంపెనీలు బరితెగిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న తతంగాలపై వార్త కథనాలతో ఉతికి ఆరేసింది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు పీసీబీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వ్యర్థ రసాయన పదార్థాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాల్సిందేనంటూ డిమాండ్‌ల పర్వం రాజుకుంది. ఈ విషయు ఊబీ నుంచి బయటకు లాగే ప్రయత్నం చేసిన ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పట్టు వదలని విక్రమార్కుడిలా అందుకు బాధ్యులైన అధికారుల బరతం పట్టేలా ఎప్పటికప్పుడు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలితో పాటు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికు, స్థానిక సామాజిక కార్యకర్తలు రావుల లింగస్వామి, ముద్దా సత్యం, వార్త యజమాన్యానికి కాలుష్య కోరల్లో చిక్కి విలవిలలాడిన సమీప గ్రామాలు







కృతజ్ఞతలు తెలిపారు.

**-పీసీబీ అధికారుల విధించిన జరిమానాలు**

నిబంధనలను విస్మరించిన ఫార్మా కంపెనీలపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కొరడా ఝులిపిస్తూ రూ.4.16కోట్ల జరిమాణాలు విధిస్తూ తాకీదులు జారీ అయ్యాయి. యజోలా ఫార్మా కంపెనీకు రూ.77.70లక్షల జరిమానా విధించడంతో, అందుకు సంబంధించిన పూర్తి మొత్తాన్ని కంపెనీ యాజమాన్యం చెల్లించింది. రావుస్ ల్యాబరేటరీకి రూ.50.40లక్షల జరిమానా విధించగా, రూ.24.50లక్షల జరిమానా చెల్లించగా, మిగిలిన రూ.25.90లక్షలు చెల్లించాల్సి ఉంది. విజయసాయి కెమికల్ కంపెనీకు రూ.22.40లక్షల జరిమానా విధించగా, రూ.11.20లక్షలు కంపెనీ యాజమాన్యం చెల్లించగా మిగిలిన జరిమానా చెల్లించాల్సి ఉంది. ఎస్‌వీఆర్ కెమికల్ కంపెనీ రూ.44.80లక్షల జరిమానా విధించగా అందులో రూ.22.40లక్షల జరిమానా చెల్లించగా, మిగిలిన రూ.22.40లక్షలు చెల్లించాల్సి ఉంది. బృందావనం ల్యాబరేటరీకి రూ.48లక్షల జరిమానా విధించగా, అందులో 33.70లక్షల జరిమానా కంపెనీ యాజమాన్యం చెల్లించగా, మిగిలిన జరిమానా చెల్లించాల్సి ఉంది. ఆప్టిమాలిక్ ల్యాబరేటరీకి రూ.77.77లక్షలు జరిమానా విదించగా అందులో 38.85లక్షల జరిమానాను కంపెనీ యాజమాన్యం చెల్లించగా మిగిలిన 38.85లక్షలు చెల్లించాల్సి ఉంది. కెమిక్స్ లైఫ్ సైన్స్ ల్యాబరేటరీకు 44.80లక్షల జరిమానా విధించగా రూ.4.48లక్షలు జరిమానా చెల్లించగా మిగిలిన రూ.40.32లక్షలు చెల్లించాల్సి ఉంది.

# సాంకేతికత ఆధారంగా కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయిస్తున్నారు. ఈ యంత్రం సహాయంతో సన్నధాన్యాన్ని గుర్తిస్తారు. ముందుగా గ్రెన్ కాలీపర్ యంత్రంతో ధాన్యపు గింజ పొడువు, వెడల్పు కొలుస్తారు. పొడువు ఆరు మిల్లీమీటర్లకంటే తక్కువ వెడల్పు రెండు మిల్లీమీటర్లకంటే తక్కువగా ఉండాలని ప్రమాణాలు నిర్దేశించారు. ఈ యంత్రాల నిర్వహణకు, ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. అవగాహన ఉన్నప్పుడే యంత్రాలను వినియోగించు సన్న రకం ధాన్యాన్ని గుర్తించే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. యంత్ర పరికరాలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. వరికోతలు ముమ్మరం కావడం ధాన్యాన్ని కేంద్రాలను తరలిస్తున్న నేపథ్యంలో యంత్రాలను అందుబాటులో ఉంచారు. ఈ పరికరాల వినియోగంతో ధాన్యం తేమ, తాలు, గింజల పరిమాణము తదితరా అంశాలను తెలుసుకోవచ్చు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రానికి రెండు ప్యాడి హస్కర్ యంత్రాలను అంజేయనున్నారు. పిడికెడు ధాన్యాన్ని ఈ యంత్రంలో పోసి తిప్పితే పొట్టు ఊడిపోయి బియ్యం గింజలు బయటకు వస్తాయి. బయటికి వచ్చిన బియ్యం గింజలను గ్రెన్ కాలిపర్ యంత్రంలో పోసి సన్నరకం బియ్యం అవునా కాదా తెలుసుకోవచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సన్నరకం ధాన్యం ఎన్ని ఎకరాల్లో సాగుచేశారు. దిగుబడి అంచనాలను అధికారులు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో సన్న రకం ధాన్యం 3,41,650 ఎకరాలలో సాగు చేశారు. 8,15,960 మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. నల్లగొండ జిల్లాలో 2,42,490 ఎకరాలలో సన్నరకం ధాన్యం సాగు చేయగా 5,81,975 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 97,028 ఎకరాల్లో సాగు చేయగా, 1,74,650 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ క్రమంలో ధాన్యము పెద్దమొత్తంలో కేంద్రాలకు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం సంచులపై కొనుగోలు కేంద్రం కోడ్, ధాన్యం రకం వివరాలు నమోదు చేస్తారు. సన్నరకం అయితే ఎరుపు రంగుతో కొనుగోలు కేంద్రం నెంబర్ ధాన్యం రకం వద్ద ఎస్ అని రాస్తారు. దొడ్డు రకం సంచులపై ఆకుపచ్చ రంగుతో కొనుగోలు కేంద్రం నెంబరు ధాన్యం రకంవద్ద డి అని రాస్తారు. సన్నరకం ధాన్యాన్ని వ్యసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించాలి. గ్రామాల్లో మధ్య దళారీల బెడదను నివారించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. దళారిల నుండి రైతులను కాపాడేందుకు ఐరిస్ విధానము అమలు చేయనున్నారు. ఈ మేరకు ఐరిస్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. గతంలో దానికంటే భిన్నంగా ఈ సారి ముందుగా రైతు వివరాలు నమోదు చేసుకొని ఓటీపి పంపి విక్రయ సమయంలో సబంధిత రైతు ఐరిష్ తీసుకుంటారు. సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో 33 రకాల సన్నరకం వంగడాలు వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం నిర్ణయించిన 33 రకాల సన్న రకం వంగడాలకు మంత్రమే 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నారు. సదరు సన్న రకం వంగడాలు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు. సాంబ మసూరి (బిపిటి 5204) వరంగల్ వరి 1119, జగిత్యాల సన్నాల్లు (జేబీఎల్ 1798), హెచ్ఎంటి సోనా తదితర వంగడాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. సన్న రకం ధాన్యం కొనుగోలుకు బోనస్ ప్రకటించిన నేపథ్యంలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు పకడ్బంది చర్యలు చేపట్టారు. అందుకే వేరు వేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ధాన్యం సంచులపై కూడా కోడ్ నెంబర్లు వేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభమైంది. వారం రోజులుగా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ రైతులకు తెలియపరుస్తూ ధాన్యం కొనుగోలు ప్రారంభమైంది. వారం రోజులుగా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ రైతులకు తెలియపరుస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సారి సన్న రకాన్ని గుర్తించేందుకు సాంకేతికతను ప్రవేశపెట్టడంతోఎక్కడ సమస్యలు వచ్చే అవకాశం ఉండదు. ధాన్యాన్ని కొనుగోలు చేసుకున్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పైకాన్ని జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. నేరుగా రైతుల ఖాతాలోనే పైకము జమ అవుతుంది. దళారీలను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని తరలించాలని రైతులను చైతన్య పరుస్తున్నారు.

# విధులు ఇక్కడ.... జీతాలు అక్కడ

(మొదటి పేజీ తరువాయి..)

కాకుండా ఉపాధ్యాయుల కోరిక మేరకు బదిలీ ఉత్తర్వులు ఇచ్చారనే విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకుల ప్రమేయం , ఉన్నతాధికారుల అండదండలతో ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ ప్రభావితం చేస్తున్నట్లు ఆ వర్గాల్లో వినిపిస్తున్న టాక్.కొండమల్లేపల్లి గన్యా తండా ప్రాథమిక పాఠశాల ఎస్జీటి టీచర్ నాగేంద్ర చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.వీరు చింతపల్లి మండలంలో జీతాలు తీసుకుంటారు. అదేవిదంగా డీఎస్సీ 2024 నియామకం ఎస్జీటి టీచర్‌గా ప్రియాంక నెల్వపల్లి ప్రాథమిక పాఠశాలకు ఈ నెల 16న విధుల్లో చేరారు. వీరిని అదే మండలం పోలేపల్లి రాంనగర్‌కు అనధికారికంగా డిప్యుటేషన్‌పై పంపారు.విద్యార్థులకు అనుగుణంగా ప్రభుత్వం నియమించినా అనధికారికంగా జిల్లా విద్యాశాఖ అధికారి కాసులకు కక్కుర్తి పడి ఉపాధ్యాయులకు నచ్చినచోటకు డిప్యుటేషన్‌లపై పంపుతున్నారు. ఇదంతా ప్రజాధనాన్ని వృధా చేయడానికా, లేక ఉన్నతాధికారులు కాసులకు కక్కుర్తి పడి ఆదేశాలు జారీ చేస్తున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి.పిల్లలు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేస్తే అక్కడికి వెళితే తలనొప్పని కొందరు సుముఖంగా లేరని, ఉత్తర్వులు కాకుండా అధికారుల మౌఖిక ఆదేశాలు,పైరవీలతో పని చేస్తున్నవారూ ఉన్నారనే విమర్శలు ఉన్నాయి.వాస్తవానికి సర్దుబాటు ఆర్డర్ పొందినవారు ఎక్కడ పని చేస్తున్నారు.ఎందరు రిపోర్టు చేశారనే రికార్డులు సక్రమంగా లేవని తెలుస్తోంది.అసలు మౌఖిక ఆదేశాలతో వారిని ప్రధానోపాధ్యాయులు ఎలా చేర్చుకుంటున్నారనే ప్రశ్న కూడా తలెత్తుతోంది.మార్గదర్శకాల ప్రకారం ఉత్తర్వులు ఇవ్వకపోవడం,ధిక్కరిస్తే చర్యలు లేకపోవడం దీనికి కారణంగా తెలుస్తుంది.నిబంధనలు ఉల్లంఘించి ఉత్తర్వులు జారీ అవుతుండటంతో వాటికి విలువ లేకుండా పోతుందన్న చర్చ జరుగుతుంది.ఉపాధ్యాయ డిప్యుటేషన్ ప్రక్రియలో ముందుగా పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో మాత్రమే జరగాలి.తప్పని పరిస్థితిల్లో మాత్రమే ఒకే మండల పరిధిలోని పాఠశాలల మధ్య డిప్యుటేషన్‌లపై పంపించవచ్చు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నత పాఠశాల టీచర్స్‌ను మాత్రం అదే మండలాల్లోని పాఠశాలలకు పంపించే వెసులుబాటు ఉంది.కానీ ప్రస్తుం నిబంధనలు గాలికి వదిలేసి ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తమకు నచ్చిన ప్రాంతాల్లో ఇతర మండలాలు, నియోజకవర్గాలకు సైతం డిప్యుటేషన్‌పై వెళుతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల అనుమతులతో జరిగిన డిప్యుటేషన్‌లలో సైతం అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇక జిల్లా కలెక్టర్ ,డిఈవో అనుమతులు లేకండానే అక్రమంగా మరి కొందరు డిప్యుటేషన్‌పై వెళ్లారు.అక్రమ డిప్యుటేషన్‌ల వల్ల అసలు విద్యార్థులు లేని పాఠశాలలో స్టాఫ్ ఉండగా, విద్యార్థులు ఉన్న చోట టీచర్స్ లేక పిల్లల చదువులు వెనుకబడి పోతున్నాయి.ప్రజా ప్రతినిధులు , రాజకీయ నాయకులు ప్రమేయం ఉన్నతాధికారుల అండదండలతో ఉపాధ్యాయులు వారికి నచ్చిన చోట విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చింతపల్లి మండల కేంద్రాన్ని పునరావసరంగా చేసుకొని ఇతర మండలాలనుండి అక్రమ డిప్యుటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు , విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.మండలంలోని వివిధ పాఠశాలలకు నూతనంగా డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల నియామకాల్లో విచిత్రం చోటు చేసుకుంది.విద్యార్థులు ఉన్న , కొరత ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించలేదు.విద్యార్థులు లేని పాఠశాలలకు కేటాయించారు.మండలంలోని రోటిగడ్డ తండాలోని పాఠశాలలో ఒక విద్యార్థి ఉండగా,ఒకరు విధులు నిర్వహిస్తున్నారు.ఇప్పుడు నూతనంగా మరో ఉపాధ్యాయురాలిని నియమించారు.కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో 40మంది విద్యార్థులు ఉండగా, ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. అదనంగా మరో ఉపాధ్యాయురాలిని కేటాయించారు. పోలేపల్లి రాంనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో 112 విద్యార్థులు ఉండగా, ముగ్గరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించారు. జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు అనుగునంగా ఉపాధ్యాయులను కేటాయించాలని, విద్యార్థులు విద్యాసంవత్సరాన్ని కోల్పోయే అవకావం ఉంది కావున అక్రమ డిప్యుటేషన్‌లకు సహకరిస్తున్న డిఈవోపై చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు,మండల ప్రజలు కోరుతున్నారు.

# పశుగణన పారదర్శకంగా నిర్వహించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట :

పశుగణన పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 21వ జాతీయ పశుగణనను జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకి ఒకసారి లెక్కిస్తారని జిల్లాలో 21వ జాతీయ పశు గణన 25 అక్టోబర్ 2024 నుండి 02 ఫిబ్రవరి 2025 వరకు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పశు సంవర్ధన అధికారి నోడల్ అధికారిగా, 37 మంది డాక్టర్లు సూపర్ వైజర్లుగా, 139 ఎన్యుమరేటర్స్‌గా పశుసంవర్ధక సహాయకులు, పారా సిబ్బంది గోపాల మిత్రులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు పశుగణన ఎంతగానో దోహదం చేతుందని తెలిపారు. పశుగణన చేయటం ద్వారా పిడుగులు, వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పారదర్శకంగా సహాయ సహకారాలు అందించే విషయంలో చాలా ఉపయోగపడుతుందని అలాగే పశువులపై ఆధారపడి జీవించే కుటుంబాల జీవనోపాదికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిస్తుందన్నారు. పశువులు ఉదయం 11 గంటల తర్వాత పశుగ్రాసం కొరకు బయటకు వెళ్తాయి కాబట్టి పశుగణన ఉదయం పూటనే ప్రారంభించాలని, గ్రామంలో ఒక చివరి నుండి మరో చివరకు ఒక్క ఇంటిని కూడా వదలకుండా లెక్కించుటకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉండే పంచాయితీ కార్యదర్శి, మల్టీపర్పస్ వర్కర్‌లను, స్వయం సహాయక బృందాల మహిళలను అవసరం ఉన్న చోట సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ ఎపెంటయ్య, జిల్లాలోని డాక్టర్లు, పశుసంవర్ధక సహాయకులు, పారా సిబ్బంది గోపాల మిత్రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనం బోల్తా

### ఒకరి మృతి, మరో ముగ్గురికి గాయాలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త** అంధ్రాకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం వాహనం బోల్తాపడి ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురు గాయాలపాలైన ఘటనశుక్రవారం తెల్లవారుజామున దామరచర్ల మండలకేంద్రం శివారులో చోటు చేసుకుంది. వాడపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు దామరచర్ల మండలంలోని కొన్ని గ్రామాల్లో సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని అంధ్రాకు తరలించేందుకు అక్రమ బియ్యం వ్యాపారులు అశోక్‌లేలాండ్ వాహనంలోతీసుకవెళ్తుండగా అతివేగంతో వెళ్తున్న వాహనం అదుపు తప్పి దామరచర్ల శివారులోని రాజగట్టు అడ్డరోడ్డు వద్ద ఫల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్నపల్నాడు జిల్లా దాచేపల్లి చెందిన షేక్ నాగూర్‌వలీ(35) అక్కడికక్కడే మృతి చెందగా, అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. అక్రమదందాకావడంతో కిందపడ పోయిన సుమారు 10 క్వింటాళ్ల బియ్యాన్ని అక్కడే వదిలేసి, వాహనాన్ని, మృతి చెందిన నాగుర్‌వలీ మృతదేహాన్ని, గాయపడిన క్షతగాత్రులనుఅక్రమ దందా రాయుళ్లు హుటా హుటిన అక్కడి నుండి అంధ్రా ప్రాంతానికి



తరలించకపోయారు. ఈ సంఘటనపై విశ్వసనీయ సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులుదాచేపల్లికి చేరుకొని ప్రమాదానికి గురైన వాహనాన్ని, మృతదేహాన్ని వాడపల్లి స్టేషన్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. మిగిలిన క్షత గాత్రులు గుర్తు తెలియని ప్రాంతంలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కాగా మృతుని భార్య హుస్సేనిబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జి ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఈ క్రమ దందాలో లోడు ఏ ప్రాంతం నుండి ఎత్తారు, ఎక్కడికి తరలిస్తున్నారు. మిగిలిన క్షతగాత్రులు ఎవరు అనే విషయాన్ని లోతుగా విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

*నాగార్జునసాగర్ 25 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ హిల్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న గిరిజనుల ఆరాధ్యుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచందర్ నాయక్ కోరారు. శుక్రవారం నాగార్జున సాగర్ నియోజకవర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు భాస్కర్ నాయక్ అధ్యక్షతన హిల్ కాలనీలోని యూత్ హాస్టల్‌లో సమా వేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయ నిర్మాణానికి అదేవిధంగా బంజారా భవన్ పున:నిర్మాణానికి గిరిజన సోదరులు సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ నిర్మాణం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు మరియు బంజారా సహోదరులు, నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను అదుకుంటాం

– ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



**నిడమనూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఇటీవల అకాలంగా కురిసిన వర్షాలకు పంటనష్టపోయిన రైతులను అదుకుంటామని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం నిడమనూరు మండలం ముప్పారం, గుంటకగూడెం గ్రామాల్లో పంటనష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దెబ్బతిన్న రైతుల పంట పొలాలకు నష్టపరిహారాన్ని అంచనా వేసి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నూకల వెంకట్‌రెడ్డి, బొల్లం శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మైసయ్య, కోట్ల సైదయ్య, వెంకటరమణ, ఏవో ముని, కృష్ణయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిన ప్రజాపాలన ప్రభుత్వం

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

విద్యారంగ సమస్యలను ప్రజా ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో



విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని పలు డిమాండ్లతో తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ప్రశాంత్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్య సంక్షోభంలో ఉందని ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులు రోడ్లుపాలయ్యారన్నారు. గత పది యేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపు చూపిందన్నారు. ఇప్పటి వరకు రూ.8300కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజాపాలన అని చెప్పుకొని మేము అధికారంలోకి వస్తే వెంటనే స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు సైతం బంద్‌కు పిలుపునిచ్చిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్, డివిజన్ ఉపాధ్యాక్షులు పొట్ల రాకేష్, మండలాధ్యక్షుడు నేర్లపల్లి జై చరణ్, జొన్నలగడ్డ చరణ్ శరత్, ఆంజనేయులు, ఇద్దిరాములు, సరస్వతి, మౌనిక, ఆరాధ్య, జ్యోతి, హారిక, అంజలి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతిపంపుల మరమమత్తులపై అవగాహన సదస్సు

*చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త*

చేతి పంపుల మరమ్మత్తులపై సంబంధిత సిబ్బందికి శుక్రవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన మంచినీటి సహాయకుల శిక్షణలో భాగంగా చేతి పంపుల మరమ్మత్తు నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ వరంగల్ డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి కొన్ని ఆవాస ప్రాంతాలు గిరిజన తండాలు గ్రామాల్లో చేతి పంపుల వినియోగం ఉందన్నారు. ఎక్కడైనా పాడైపోయిన పనిచేయకుండా ఉన్నటువంటి చేతి పంపులను తక్షణమే గుర్తించాలన్నారు. వాటిని ప్రాథమికంగా మరమ్మత్తులు చేస్తే ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఇందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ డిప్యూటి ఇంజనీర్ దేవేందర్‌రెడ్డి, స్థానిక ఏఈ రణదీర్, గ్రిడ్ ఏఈ వంశీ, ఎంపివో శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సీత్లాతండ సర్పంచ్ భర్త మృతి

*చిలుకూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :*



మండలంలోని సీత్లాతండ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు దీరావత్ మంగమ్మ భర్త దీరావత్ సైదులు గురువారం ఆనారోగ్యం కారణంతో మృతి చెందాడు. సైదులు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన మృతిపట్ల పలువురు బిఆర్ఎస్ నాయకులు బౌతికగాయాని సందర్శించి పూలమాలు వేచి సంతాపం తెలిపారు. మృతుని కుటుంబసభ్యులకు సానుభూతుని తెలిపారు. సైదులు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపెతానికి కృషి చేశారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

## బీఫ్ షాపులపై పోలీసుల మెరుపు దాడులు

### 12 ఆవులు స్వాధీనం, ఇద్దరు అరెస్టు

**నల్గొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** నల్లగొండ వన్‌టౌన్ పరిధిలోని పలు మటన్ బీఫ్ షాపులపై శుక్రవారం వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. నిర్వాహకులు అక్రమంగా నిల్వ ఉంచిన 12 ఆవులను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితుల అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై సీఐ పూర్తి విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పొనుగోడు రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*గరిడేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త*



మండలంలోని పొనుగోడు రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం సాయంత్రం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడికి 25 నుంచి 30 సంవత్సరాల వయసు ఉంటుందని, కుడి చేతికి, కుడి కాలికి రాగి కడియం ఉందని, కుడి చేతికి రాగి ఉంగరం ఉందని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. మృతదేహం వివరాలు తెలిసిన వారు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ సెల్ః నెం.8712686053 ను సంప్రదించగలరని తెలిపారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దు

### డిప్యూటీ చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్

**ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ




సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా శుక్రవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ములుగు పట్టణంలో ఉన్న మెకానిక్ కార్ షెడ్డులు, ట్రాక్టర్ షోరూంలు మరియు గ్యాస్ ఏజెన్సీ లలో బాల కార్మికులను పనిలో చేర్చుకోవద్దని వారితో పని చేయించడం నేరం అని, బాల కార్మికుల చట్టాల గురించి షాప్ యాజమాన్యం వారికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మేహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్, అసిస్టెంట్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ యాప్‌లో పెట్టుబబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవద్దు

**మునగాల ప్రభాతవార్త:**

ఆన్ లైన్ యాప్‌లో ఆర్థికంగా పెట్టుబడులు పెడితే తిరిగి రెట్టింపు నగదు వస్తుందని, అపోహాలని మండల ప్రజలు ఎవరు నమ్మి నష్టపోవద్దని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఈ మధ్యకాలంలో ఆర్జిఏ యాప్ పేరుతో ప్రజలు పెద్ద ఎత్తున సమూహంగా ఒకరి నుండి మరొకరు అత్యాశకు పోయి వేల రూపాయలు అప్పులు తీసలుకువచ్చి ఆర్థికంగా పెట్టుబడులు పెట్టారని, తీరా చూస్తే రెండు రోజుల క్రితం ఆర్జిఏ యాప్ సంస్థ ఎత్తివేయడంతో మండల ప్రజలు గగ్గులు పెడుతున్న పరిస్థితి మన కళ్ళ ముందు కనిపిస్తుందని, కావున నేటి ప్రస్తుత పరిస్థితుల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకునే అనేక సోషల్ యాప్‌లు నడుపుతున్న సంస్తలు ప్రజల్ని మోసం చేసేందుకు రకరకాల పద్ధతుల్లో ప్రయత్నిసుంటారని, మండల ప్రజలు తగిన జాగ్రత్త చర్యలతో అత్యాశకు



పోయి సోషల్ మీడియా వేదికగా వచ్చే ఆన్లైన్ యాప్‌ల నందు ఎలాంటి పెట్టుబడులు పెట్టదంగాని లేదా ఇతర ఆర్థిక లావాదేవీలు కొనసాగించడం కానీ చేయవద్దని వారన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఇలాంటి యాపుల్లో చేరాలని ప్రచారం చేసిన, ఒత్తిడి తెచ్చిన వారి వివరాలని స్థానిక పోలీసులకు అందించాలని, అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బుని ఇలాంటి ఆన్లైన్ యాప్‌లో పెట్టుబడి పెట్టి సంస్థలు బోర్డులు తిప్పేసిన తర్వాత తీవ్రంగా నష్టపోయి ప్రజలు ఆర్థిక సమస్యల్లో కూరుకుపోవద్దని సూచించారు.

# మంచి నీటి నిలువలు

## తరచుగా మార్చుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**


సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ నడిగూడెం మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంట్లో నీరు నిల్వ ఉండే ప్రతి ఒక్కదాన్ని వారానికి ఒకరోజు శుక్రవారం నాడు ఖాళీ చేసి ఆరబెట్టి తిరిగి వాడుకోవాలని చెప్పారు. ముఖ్యంగా పూల కుండీలు, కూలర్లు, ఫ్రిజ్ వెనుక ఉండే నీరు, ఏసీలలో ఉండే నీరు, నిత్యం వాడే గాబులు, ఇంటి బయట సీసాలు, డబ్బాలు, టైర్లలో పూల కుండీలలో ఉండే నీరు, వర్షం వచ్చినప్పుడు నిలువ ఉండే నీరు, మొదలగు నీటి స్థావరాలను తప్పకుండా వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి వాడుకోవాలన్నారు. ఒక చెంచా నీరు నిల్వ ఉన్న వాటిలో కూడా దోమలు పుట్టే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ



ఈ జాగ్రత్తలు పాటిస్తే దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు తదితర వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం సుజాత, ఆశాలు సునీత, శ్రీలక్ష్మి గ్రామపంచాయతీ వర్కర్ నాగరాజు పాల్గొన్నారు.

# రూ.50వేలు ఆర్థిక సహాయం

**నడిగూడెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



నడిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బందారు గురవయ్య ఇటీవల కాలంలో ఆస్తోత్తో మరణించడం జరిగింది. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు కావున ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకున్న పదవ తరగతి మిత్రులు రూ.50వేలను ఇద్దరు పిల్లల మీద ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ పుస్తకాలను భార్య విజయ పిల్లలకు శుక్రవారం అందించారు. అనంతరం వారు పిల్లల చదువుకు భవిష్యత్తులో సాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లంజపల్లి వీరబాబు, షేక్ నాగుల్ మీర, షేక్ రహీముద్దీన్, బందారు శ్రీను, సత్యం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నడిగూడెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

మండలంలోని నారాయణపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో వానాకాలం ధాన్యం కొనుగోలుకు కేంద్రాలను ప్రారంభి స్తున్నట్లు, ప్రభుత్వము మద్దతు ధర కల్పించినందున వినియోగించు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, వ్యవసాయ శాఖ అధికారులు, ఏపీఎం రామలక్ష్మి, సంఘ బంధం సభ్యులు పాల్గొన్నారు.



# నేషనల్ అవార్డు అందుకున్న జానకీరామ్

**చిలుకూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**




మండలంలోని నారాయణపురం గ్రామ వాసి డాక్టర్ జానకీరామ్ ఎం,ఎం,బి బిఎస్ ఎమర్జెన్సీ ఫిజిషయన్ విభాగంలో నేషనల్ ఫిజిషియన్ ఆఫ్‌ది ఇయర్ 2024 అవార్డును కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జీతులాల్ చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్యం వ్యాపారం దృక్పదంతోకాకుండా సేవా దృక్పదంలో వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్యులను దేవుడితో సమానంగా ప్రజలు చూస్తారని అలాంటి వృత్తిలో కొనసాగుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందాన్నారు. ప్రతి పేదవారికి వైద్యం అందించడమే లక్ష్యమన్నారు. వైద్య రంగం అనేది దేశానికి వేన్నుముకలాంటిదన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపిటీసీ

**ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బాషవేని పోషాలు యాదవ్, టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఆయనను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) బాషబోయిన పోషాలుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోషాలు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రజా సంక్షేమం కోసం జరిగిన పనులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. మంత్రి సీతక్క ములుగు ప్రాంతంలో చేస్తున్న ప్రజాకర్షక పనులను చూసి పార్టీ నేతలందరితో కలిసి ప్రజా సంక్షేమం కోసం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ




# సీఈఐఆర్ ద్వారా ఫోన్ల రికవరీ

**కోదాడ ప్రభాతవార్త:**



పట్టణంలో మొబల్ ఫోన్లను పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుల ఫోన్లను ఒక ప్రత్యేక అప్లికేషన్ ద్వారా కనిపెట్టి వారికి అందజేసినట్లు డిఎస్పి శ్రీధర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో బాధితులకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణానికి చెందిన వివిధ వ్యక్తులు వేరు వేరు సందర్భాల్లో తమ యొక్క మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని పట్టణ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన బాధితుల యొక్క మొబైల్ ఫోన్‌లను సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అనే అప్లికేషన్ ద్వారా 16 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ అప్లికేషన్ ఉపయోగించి మొత్తం 110 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసినట్లుగా ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలోపట్టణసీఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# మహీంద్రాతో అత్యధిక దిగుబడులు

**మునగాల ప్రభాతవార్త:**



మహేంద్ర కంపెనీ సీడ్‌తో అత్యధిక దిగుబడి సాధించవచ్చు అని కంపెనీ టెరిటరీ మేనేజర్ అనిల్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణగూడెంలో గ్రామంలో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ కాలంలో అత్యధిక దిగుబడితోపాటు గింజ నాణ్యత వస్తుందన్నారు. పంట వ్యవధి 120 నుండి 125 రోజులు మధ్య ఉంటుందన్నారు. గ్రామంలో ఎంపీర్ 504 రకం సేద్యం చేసి అత్యధిక దిగుబడి సాధించిన రైతు తొండల వెంకన్న కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ బాలరాజు, ఎండిఓ పవన్, రైతులు శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాదం

**మునగాల ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణలు మాట్లాడుతూ.. 41 రోజులపాటు దీక్షలో పాల్గొన్న మాల దారణ సభ్యులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దాతల సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమం మాదిరిగా మండల వ్యాప్తంగా అయ్యప్ప భక్తులకు ప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వంగవీటి గురుమూర్తి, పెనుగొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో వారం, పది రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులన్ని పూర్తి చేయాలి




### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు తదితరులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, వన మహోత్సవం కింద నాటిని మొక్కల సంరక్షణ, తాగునీరు, విద్యుత్ తదితర పనులు నిరంతరం నిర్వహించేలా చూడాలని గ్రామ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరు కావడం తప్పనిసరి అని ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే వారం నాటికి మండలాలు, మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఎంపిడిఓ వారి పరిధిలో ప్రతిరోజు 2 లేదా 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నది లేనిది ధాన్యం కొంటున్నది లేనిది దృష్టి సారించాలని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటి వరకు వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు తక్కువగా జరిగాయని ఇకపై తేమ సరిపోయినంతగా వచ్చే అవకాశం ఉన్నందున వెను వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువగా అమ్ముకోకుండా తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. సోసియో ఎకనామిక్స్ సర్వేకి సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర బిసి కమిషన్ జిల్లాలో సోసియో ఎకనామిక్ సర్వేపై ప్రజాభిప్రాయ



సేకరణ నిర్వహించనున్నట్లు కలెక్లర్ వెల్లడించారు. కాగా మండలాల నుండి హాజరైన పలువురు మండలాల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, గ్రామపంచాయతీల ద్వారా నిర్వహించే అన్ని కార్యక్రమాలు మెరుగయ్యాయని గ్రామాల్లో జ్వర కేసులు నమోదు కావడం లేదని పెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైరుంతధామాల నిర్వహణ బాగుందని రహదారులకు ఇరువైపుల నాటే మొక్కలు, సంస్థలలో మొక్కలు బాగున్నాయని అలాగే వివిధ ప్రభుత్వ సంస్థల పనితీరు సైతం బాగుందని కలెక్టర్‌కు వివరించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో అన్ని గ్రామాలలో ఇదే ఒరవడిని కొనసాగించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

*నల్గొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*



నల్గొండ మండలం కాకుల కొండారం గ్రామానికి చెందిన కుడతల నరసింహ గత మార్చి నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బిఆర్ఎస్ పార్టీ తరుపున రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కొడతల నరసింహ భార్య చంద్రకళకు గురవారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం ఉండటంతో కెసిఆర్ ఏర్పాటు చేసిన ప్రమాద బీమాలో తమ కుటుంబం ఉండడంతో తమకు రెండులక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసి తమ కుటుంబాన్ని ఆదుకున్నారని, ఇందువల్ల తమకు ఎంతో మేలు కలుగుతుందని ఇందుకు సహకరించిన మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ ంరెడ్డికి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌కి తమ రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాయంకోరే ప్రతి చోట కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### మామిడాల మాజీ సర్పంచ్ రాజిరెడ్డి



**నల్గొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మాజీ సర్పంచ్ రాజిరెడ్డితో చర్చిస్తున్న క్రమంలో గ్రామంలో శివాలయం నిర్మిస్తున్న విషయం తెలుసుకున్న మంత్రి 1,50,000/- రూపాయలను అప్పటికప్పుడే అందించారు. తదనంతరం, వివిధ గ్రామ సమస్యలపై రాజిరెడ్డి మంత్రిని కలిసినప్పుడు స్వయంగా దేవాలయం పనుల పురోగతిపై అడిగిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి 2,20,000/-రూపాయలను సాయంగా అందించారు. మంత్రి సాయంతో గ్రామంలో ఆలయ నిర్మాణ పనులు సాగుతుండగానే మాజీ సర్పంచ్ రాజిరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల అనారోగ్యానికి గురైన రాజీరెడ్డి హైదరాబాద్‌లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మంత్రి రాజి రెడ్డి ఉంటున్న బంధువుల నివాసానికి వెళ్లి పరామర్శించారు. నీకు నేనున్నాను ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈక్రమంలో మరోసారి దేవాలయం అంశం గురించి అడిగిన మంత్రి ఇంకా పనులు పెండింగ్‌లో ఉన్న విషయం తెలుసుకొని వెంటనే 1 లక్ష రూపాయలను రాజిరెడ్డి చేతికి అందించారు. మంత్రి కోమటిరెడ్డి తక్షణ స్పందనపై రాజిరెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. వెంకన్న మనసు వెన్న అంటూ ఉప్పొంగిపోయాడు. అడగకుండానే మూడుసార్లు ఆలయ నిర్మాణం గురించి అడిగి మరి నిధులు అందించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. తన ఆరోగ్యం గురించి అడగడం, అండగా ఉంటానని మాటివ్వడమే కాదు, ఆలయం గురించి అడగడం సంతోషం కలిగించిందని రాజిరెడ్డి అన్నారు. ఇంత బిజీ షెడ్యూల్ లో కూడా తనకోసం ఇంత దూరం రావడం ఆయన మంచితనానికి నిదర్శనమని రాజిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు పార్టీ కార్యకర్తలు, నాయకులంటే ఇంత బాధ్యతతో వ్యవహరించే నాయకున్ని, ఎక్కడా, ఎప్పుడూ చూడలేదని రాజిరెడ్డి అన్నారు.

## కాకతీయ కళాశాలలో వ్యాసరచన పోటీలు

*నల్గొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*



పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణంలోని కాకతీయ డిగ్రీ పీజీ కళాశాలలో నల్గొండ పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్, కాకతీయ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర అనే అంశం మీద వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ సమాజాన్ని తీర్చి దిద్దడంలో యువత పాత్రను వివరిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులకు అవగాహన కల్పించి నిర్మూలన కార్యక్రమంల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. అంతే గాకుండా సైబర్ క్రైమ్ మీద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని దాని భారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, కోఆర్డినేటర్ సైదిరెడ్డి, అధ్యాపకులు భవాని, యామిని, మానస, స్వాతి, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ మాటలు అదుపులో పెట్టుకో

- భాషను మార్చుకోకపోతే ప్రజలు బుద్ధి చెబుతారు
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయినా నీదీ..
- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ముందంజలో ఉంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ భాషను సరి చేసుకోవాలని పేర్కొన్నారు. లేని పక్షంలో ప్రజలు నల్లగొండ జిల్లాలో తిరుగనివ్వరని, ప్రజాస్వామిక బద్ధంగా 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి నియోజకవర్గంలో భారీ ఓటమి చవిచూసిన గాదరి కిషోర్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాడని విమర్శించారు. ఆయన భాష మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఆయన చేసిన వ్యాఖ్యల ముందు ఆయన స్థాయి ఎంటో ఒకసారి ఆలోచన చేసుకోవాలని ఆయన వ్యవహారం ప్రజలకు అంతా తెలుసునని పేర్కొన్నారు.

## ఉద్యమకారుల మీడియా అధికార ప్రతినిధిగా యాదగిరి

*చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన నర్మెట్ట యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు కీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డిలు ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఉద్యమకారుల సహకారం ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి వచ్చానన న్నారు. ఉద్యమకారుల కోసం తనవంతు కృషి ఉంటుందన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం

*నెక్కొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త*

బదిలీపై వెళ్లిన వైద్య ఉద్యోగులకు స్థానిక అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన సాదారణ బదిలీలను వైద్యాధికారి అరుణ్‌కుమార్ ఫార్మసిస్టు శ్రీనివాసచారిలు ఖానాపురంకు సూపర్వైజర్ రాజు, మేడపల్లికి మరో సూపర్‌వైజర్ మనోజ పదోన్నతిపై దుగ్గొండికి ఏఎన్ఎం వినోద గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. కాగా వారందరికీ వైద్యాధికారాణి డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక్కడ పనిచేసిన సేవలను గుర్తు చేసుకొని సంతోషించారు. ప్రజలతో మమేకమై సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్రవంతి, సుధా, స్టాఫ్ నర్సు సునీత, సూపర్వైజర్ రమాదేవి, ల్యాబ్ టెక్నిషియన్ రెడ్డి సిబ్బంది దివ్య, సుజాత, ప్రభ, పద్మ, కరుణ, ప్రవళిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనువాద ఫాసిస్ట్ శక్తుల వల్ల ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ముప్పు



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మనువాద ఫాసిస్టు శక్తుల వల్ల దేశ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందని, కార్పొరేట్, పెట్టుబడిదారి శక్తులు కొనసాగిస్తున్నన్న పాలనలో, సమస్త హక్కులను ప్రజలు కోల్పోతున్నారని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ టైగర్, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ వ్యవస్థను, కమ్యూనిస్టు ఉద్యమ స్థితిగతులను సమగ్రంగా అధ్యాయనం చేసిన ఓంకార్ నూటికి 93 శాతం ఉన్న బహుజనులు రాజ్యాధి కారంలోకి రావాలని బూర్జువా పార్టీ ప్రజలకు ప్రత్యామ్నాయం కాకూడదని, వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ ఉందని ఆదివాసి గిరిజనులకు స్వయంపాలన కల్పించాలని తను జీవించి ఉన్నంతకాలం పోరాడాడన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తి నేటికి అనుసరనీయమన్నారు. ఈ నెల 27న నర్సంపేటలో ఓంకార్ వర్ధంతి సభ ఎంసిపిఐ(యు) కార్యాలయం ఆవరణంలో నిర్వహించబ డుతుందని తెలిపారు. ఈ సభకు పార్టీ కార్య కర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, గ్రామ పార్టీ కార్యదర్శి అనుముల రమేష్, కందికొండ సాంబయ్య, ఆకుల రాజేందర్, కేశెట్టి అనసూర్య, కొప్పుల సమ్మక్క, వక్కల రాజమౌళి, దానం రాజయ్య, మొలుగూరి ఐలయ్య, గుర్రం రవి, కేశెట్టి సూరయ్య, అల్లం నర్సయ్య, కేశెట్టి శ్రీనివాస్, న్యూడెమాక్రసీ డివిజన్ నాయకులు ఆకుల

## ఉద్యమాలకు ఊపిరి మద్దికాయల ఓంకార్

**దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఉద్యమాలకు ఊపిరి మద్దికాలయ ఓంకార్ అని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో శుక్రవారం స్వర్గీయ మాజీ నర్సంపేట ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలపై పరిష్కారమే ఏకైక మార్గంగా ప్రజా ఉద్యమాలను నిర్మించి పేద ప్రజల హృదయాల్లో ఉద్యమాల ఊపిరికై చిరస్థాయిగా నిలిచిన అమరజీవి ఓంకార్ అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటాలు చేశారన్నారు. అసెంబ్లీ వేదికగా పాలక పభుత్వాలను ప్రశ్నించి పరిష్కార మార్గాలను చూపిన కమ్యూనిస్టు మహానేత ఓంకార్ అన్నారు. శ్రమజీవుల ఆదివాసీ హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగటి మల్లికార్జున్, బుడిమే సురేందర్, కుమారస్వామి, సతీష్, రాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిల్లర వ్యాపారుస్తులపై తగిన చర్యలు తీసుకోవాలి

**నెక్కొండ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



వ్యవసాయ మార్కెట్ కమిటీ నెక్కొండ ప్రకటిత ప్రాంతములో కొందరు చిల్లర వ్యారస్తులు మార్కెట్ కమిటీ లైసెన్స్ లేకుండా రైతుల యొక్క వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయుచున్నట్లుగా తెలియవచ్చినది అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ కృష్ణ మీనన్ తెలిపారు. ఇట్టి కొనుగోల్లు మార్కెట్ కమిటీ చట్టమునకు పూర్తి విరుద్ధము. ఈ విధముగా రైతుల వద్ద కోనుగోలు చేయుచున్న చిల్లర వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకోబడునని అన్నారు. మరియు రైతు సోదరులకు తెలియపరుచునది ఏమనగా గ్రామాలలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయు మధ్య దళారులకు మీ వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి మోసపోకూడదని తెలియజేయుచున్నాము. మార్కెట్ కమిటీ పరిధిలో గల గ్రామాలలో రైతుల వద్ద వారి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయు చిల్లర వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల చట్టము 1966చ, 7(1) ప్రకారం తీసుకోబడు చర్యలకు బాధ్యులగుదురని తెలియజేశారు.

# కేటీఆర్ నిరసన వ్యక్తం చేయాలనడం హాస్యాస్పదం

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరసన వ్యక్తం చేయాలనడం హాస్యస్పదమని ఓబీసీ జిల్లా చైర్మన్ ఒర్సు తిరుపతి మాట్లాడుతూ కేటీఆర్ కేసిఆర్‌లు కలిసి ఉద్యమకారులను అనేక ఇబ్బందులకు గురి చేసి ఇప్పుడు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి ఉద్యమకారులు ప్రభుత్వ ఉద్యోగులు నిరుద్యోగులు మాజీ ప్రజాప్రతినిధులు అందరు కలిసికట్టుగా తిరుగుబాటు చేయాలనడం కేటీఆర్ దగాకోరు తనానికి నిదర్శనమే. కేటీఆర్, కేసిఆర్‌లు తండ్రి కొడుకులు కలిసి ప్రశాంతంగా అనేక ఏండ్ల నుండి నిరసన వ్యక్తం చేసే ధర్నా ఎత్తివేసి ఉద్యమాలు చేయకుండా అడ్డుకున్న వారు అదే ప్రాంతంలో ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఎప్పటికైనా ఉద్యమకారులు తగిన గుణపాఠం చెప్పినప్పటికి బుద్దిలేకుండా వ్యవహరిస్తున్నారు. ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక ఇబ్బందులకు గురి చేసి పదేండ్ల కాలంలో వారిపై పోలీసు కేసులు పెట్టి వాటిని రద్దు చేయడంలో కూడా ఏమాత్రం శ్రద్ధ చూపలేదని ఇప్పుడు తెలంగాణ ఉద్యమకారులు ఎర్రజెండా పార్టీలు ప్రజాగాయక సంఘాలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని పిలుపునివ్వడం ఏమిటన్నారు. పదేళ్ల తెలంగాణను పాలించిన కేసిఆర్ ఏమి చేశాడో ముందు కేటీఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నను, ప్రతి ఉద్యమకారున్ని హరిగోసపెట్టి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని పిలుపు ఇవ్వడం ఆయన అవివేకానికి నిదర్శనం. ప్రతి ఉద్యమకారుడు తెలంగాణ పదేండ్ల పాలనలో వంచనకు గురయ్యారని వారికి ఎలాంటి లాభం చేకూరలేదు. వారికి ఇస్తానన్న డబ్బులు గానీ 250 గజాల భూమి గానీ ఇవ్వలేదని నర్సంపేటలో ఎలక్షన్ మూమెంట్లో ఉద్యమకారులకు డబ్బులు ఇవ్వాలని కోట్ల రూపాలు ఇచ్చి వాపోస్ తీసుకున్న సంఘటనలు ఉద్యమకారులు మరిచిపోలేదని ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు కేటీఆర్ జందానీతిని అర్థం చేసుకోవాలి ఉద్యమకారులు నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కూడా తిరుగుబాటు చేయాలని చెప్పడం ఆయన దగాకోరుతనానికి నిదర్శనం దీనిని ప్రతి ఒక్కరు గమనించి తిరుగుబాటు చేసి తండ్రి కొడుకులు ఇంటిదారి పట్టించిన బుద్ది లేకుండా వ్యవహరించడం ఏమిటన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చండూరుకు తరలించాలని ఆమరణ నిరాహార దీక్ష

...మహేష్ గాడ్సే



**చండూరు,25అక్టోబర్,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గానికి మంజూరు అయిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మర్రిగూడెం మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన మహేష్ గాడ్సే చండూరు మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరులో మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, ఎలాంటి ప్రభుత్వ విద్యాలయం లేదని ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చండూరు మండలంలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. మునుగోడు నియోజకవర్గంలో కల్వకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అన్నిరకాల వసతులు ఉన్న చండూరులో ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బురకల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## యాదవసంఘం నూతన కమిటీ ఎన్నిక

**చింతపల్లి,25అక్టోబర్,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం సాయి సుమంగళి ఫంక్షన్ గార్డెన్‌లో చింతపల్లి మండల అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుని ఎన్నిక ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ జడ్పీటిసి జంగిటి నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామ గ్రామం నుండి భారీ సంఖ్యలో యాదవ సోదరులు తరలి వచ్చి యాదవసంఘం నూతన కమిటీని ఎన్నికను విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట మర్ల వెంకటయ్య యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, శివర్ల రమేష్‌యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, దాసరి నిరంజన్ యాదవ్, రాములు యాదవ్, ముడిగా వెంకటయ్య యాదవ్, దాసరి రాజు యాదవ్, గంగల వెంకటయ్యయాదవ్, గొడుగు శ్రీనివాస్‌యాదవ్, మడమ్ వెంకటయ్యయాదవ్,, శ్రీశైలం యాదవ్,, బినమోని సాయి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**చింతపల్లి,25అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధి బాబా దేవాలయాన్ని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించి సాయిబాబా ప్రతిమను అందజేశారు. అనంతరం ఆరుబయట ఉన్నటువంటి గోశాలను సందర్శించి గోవులకు గడ్డిని వేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట దేవరకొండ డీఎస్పీ నాంపల్లి సిఐ నవీన్‌కుమార్, చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటితి ధనుంజయ, కోశాధికారి ఊరె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, తడకమళ్ల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ జోక్యం పెరగడం విచారకరం

సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి


**చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** న్యాయ వ్యవస్థలోనూ కేంద్ర ప్రభుత్వ జోక్యం పెరగడం విచారకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మతపరమైన కార్యక్రమాలు, లౌకిక, ప్రజా స్వామ్య శక్తులపై దాడులు దౌర్జన్యాలు, నిర్బంధాలు కూడా ప్రధాని మోదీ హయాంలో ఘననీయంగా పెరిగాయన్నారు. రాజ్యాంగా పీఠికలో పొందు పర్చిన సెక్యులర్, సోషలిస్టు పదాలను తొలగించాలనే యోచన విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన పాలకులు ప్రజలపై పన్నుల భారాన్ని మోపడానికి పోటీ పడుతున్నాయని విమర్శించారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలీ ఎన్నికల నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుబట్టారు. అంతకుముందు పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి ఎల్లయ్య పార్టీ జెండాను ఎగురవేసి సమావేశాన్ని ప్రారంభించారు. సీనియర్ నాయకుడు పిల్లలమర్రి



లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కల్లూరి కుమారస్వామి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య,నాయకులు, కందగట్ల గణేష్, సంకోజు నర్సింహాచారి, ఈశ్వరయ్య చారి, భిక్షం, దూడల యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి గాదరి కిషోర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*




తెలంగాణ రోడ్లు మరియు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు లేదని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, పెద్దకాపర్తి గ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్, నీలకంఠం లింగస్వామి అన్నారు. గాదరి కిషోర్ మంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా పనిచేసిన అనుభవంతో నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తున్నాడని అన్నారు. గత ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పుతో మతి భ్రమించి, కేసీఆర్, కేటీఆర్ మెప్పుకోసం మంత్రిపై ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయాల్లో విమర్శలు కూడా ఒక హుందాతనంతో ఉండాలని వ్యక్తిగత, అసభ్య పదజాలం ఉండకూడదని పేర్కొన్నారు. ఇకనైనా సంస్కారహీనంగా మాట్లాడడం మానుకోవాలని, లేని పక్షంలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మంత్రికోమటిరెడ్డిపై గాదరికిషోర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోని, క్షమాపణలు చెప్పాలని వారు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్

**కేతేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలోని రాష్ట్ర పిఆర్‌టియు నాయకుడు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తండ్రి ముదిరెడ్డి వీరారెడ్డి దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కేతేపల్లిగ్రామ శాఖ అధ్యక్షుడు ముత్తయ్య సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, యాదగిరి, శ్రీను, నక్షత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్లను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డికి వినతి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

చిట్యాల మండల పరిధిలోని చిన్న కాపర్తి నుండి పిట్టంపల్లి, ఉరుమడ్ల, పేరేపల్లి గ్రామాలకు వెళ్లేందుకు బీటీ రోడ్లను నిర్మించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డితో పాటు చిన్నకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, సీనియర్ నాయకుడు రుద్రారపు లక్ష్మణ్ మాజీ ఉప సర్పంచులు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్, మాజీ వార్డు సభ్యుడు మామిడి నగేష్, ఉపాధ్యాక్షుడు నందిపాటి మహేష్, కొండ శేఖర్‌గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. చిన్నకాపర్తి నుండి పిట్టంపల్లి, పేరుపల్లి మధ్య సుమారు 3 కి.మీ. చొప్పున, అలాగే చిన్న కాపర్తి నుండి ఉరుమడ్ల మధ్యన అసంపూర్తిగా ఉన్న కి.మీ. వరకు ఈ మట్టి రోడ్లలో ఏర్పడిన గుంతలలో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు వర్షాకాలంలో రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బీటీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని వారు కోరినట్లు తెలిపారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి ఆయా గ్రామాలకు బీటీ రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## నిరుపేదలకు అన్నదానం చేసిన ఎస్సై

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త*



సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్న నార్కట్‌పల్లి ఎస్సై ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు, బాటసారులకు నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో పాలు పంచుకుని 200 మంది నిరుపేదలు, బాటసారులకు అన్నదానం చేశారు.ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిండునూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు నిరుపేదలు.ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని నిరుపేదలకు, నిస్సహాయులకు అండగా నిలివాలని సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు కోరారు.పేదవారిక కడుపునిండా అన్నం పెట్టే కార్యక్రమంలో తాను బాగస్వామిని కావడం సంతోషంగా ఉందని ఎస్సై ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## 30 న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం

**ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ నెల 30న చేయనున్నారు. అసోసియేషన్ ప్రమాణ స్వీకారానికి రావాలని బాదం ప్రవీణ్ మంత్రి సీతక్కను క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగ కలిసి ఆహ్వాన పత్రం అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆమె తెలిపారు.




## మట్టపల్లి పార్వతమ్మ, భారతమ్మలకు నివాళులు

*నకిరేకల్ 25 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల 10వ వార్డుకు చెందిన మట్టపల్లి పార్వతమ్మ మరియు శ్యామల భారతమ్మల పార్థివ దేహాలపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు అఖిల లక్ష్మణ్ గౌడ్, లక్ష్మి, వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన ముదిరెడ్డి వీరారెడ్డి (రిటైర్డ్ హెడ్ మాస్టర్) ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరార్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మరియు కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన జయరాజు అనారోగ్యంతో మరణించగా పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరార్శించారు.



## నేడు స్నేహ పరిమళం సంచిక ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

తెలంగాణ గ్రామ నామాల పరిశోధకుడు, ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ మండల స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సంస్మరణార్థం పలువురు కవులు, రచయితలు రూపొందించిన స్నేహ పరిమళం సంస్మరణ సంచికను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఈ నెల 26న నల్గొండలోని యూటీఎఫ్ భవన్‌లో సాయంత్రం ఆవిష్కరించనున్నారని సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య హాజరు కానున్నారని, జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పంట నష్టపరిహారం అందించేందుకు కృషిః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**
అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసకెళ్తామని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో చేతికి వచ్చిన పంట నెలకొరిగిన పొలాలను పరిశీలించారు. అక్కడ రైతులు ఎమ్మెల్యే ముందు తమ ఆవేదన వ్యక్త పరచగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట ఏవో సరిత, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ కొండారెడ్డి, మాజీ సర్పంచ్ పోషం శ్రీనివాస్‌గౌడ్, శోభన్‌బాబు, రిక్కల వెంకట్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, సర్వర్ ఇబ్రహీం, చెన్ను వెంకట్‌రెడ్డి, శేఖర్, ఫక్రుద్దీన్, రబ్బాని, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధిః ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**
నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని అనన్య వెంచర్‌లో సాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని 23 మందికి చెందిన లబ్ధిదారులకు 6,48,500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, కేశబోయిన జానయ్యగౌడ్, వద్దే సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, బందిలి పెదసైదులు, రావులపాటి ఎల్లయ్య, అబ్దుల్ అలీం, అంజాద్‌ఖాన్, జలీల్‌పాషా, షేక్ జానీ, హుస్సేన్, మక్బుల్, సత్యనా రాయణ, అవుల సైదులు, కొట్టాల శ్రీను, బండి రమేష్, మద్దిమడుగు మార్క్, ఉదయ్, కంచుకొమ్ముల నర్సింహా, సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ, కార్మికులంతా భద్రతా నియమాలను శ్రద్ధగా పాటించాలి

### - డిప్యూటీ డైరెక్టర్ సమంతకుమార్

**మేళ్లచెరువు అక్టోబర్ 25 ప్రభాతవార్త**
స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌లో శు క్రవారం జరిగిన 39వ గనులు, భద్రతా వారోత్సవాల ముగింపు సభలో రాష్ట్ర గనుల శాఖ డిప్యూటి డైరెక్టర్‌సమంతకుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు అంతా ప్రతినిత్యం, ప్రతి నిమిషం భద్రతా నియమాలను, భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలని కోరారు. పరిశ్రమలలో ఎలాంటి ప్రమా దాలు జరగకుండా కుటుంబాలకు నష్టం జరగకుండా జీరో యాక్సిడెంట్ ఉండాలని అన్నారు. ఒక కార్మికునిపై అనేక మంది కుటు oబ సభ్యులు ఆధారపడి ఉంటారని, కుటుంబాల భద్రత కోసం కార్మికులంతా ప్రతి నిమిషం భ ద్రత పట్ల అన్ని జాగ్రత్తలు అమలు చేయాలని అన్నారు. పరిశ్రమకు సంబంధించిన మేళ్లచెరువు, వేపలమాదారం, చౌటపల్లి గనుల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీగల ఉద్యోగుల, కార్మికుల కుటుంబాలు నిర్వహించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ముగింపు సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, మైన్స్ సీనియర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, అప్పలరాజు, సూర్య నారాయణరాజు, నరేష్, సన్యాసినాయుడు, శివారెడ్డి, భానుప్రసాద్, విద్యకిరణ్, చందు, మదనమోహన్‌రెడ్డితో పాటు అనేక శాఖల రాష్ట్ర, జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల అధికారులు, పరిశ్రమకు చెందిన అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగ కార్మిక కుటుంబాల సభ్యులు, కాలనీలో విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతులు కల్పించాలని శుక్రవారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికి కళాశాల సిబ్బంది వినతి పత్రం అందజేశారు. విద్యార్థు కోసం డ్యూయల్ డెస్క్ బెంచీలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ప్రహరీ గోడ, నైట్ వాచ్‌మెన్, స్వీపర్ల నియామకం, తరగతి గదులకు తలుపులు, ఎలక్ట్రికల్, ఫ్యాన్‌లను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేసి శాలువాలతో సన్మానించారు. వినతి పత్రం అందజేసిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం ఉన్నారు.



## రక్తదానంతో మరొకరి ప్రాణదానం

**మఠంపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త**
రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి దానం చేసిన రక్తం ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని సాగర్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎం.బి. రమణమూర్తి అన్నారు. శు క్రవారం పరిశ్రమ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 90 యూనిట్ల రక్తాన్ని సేకరించి నల్లగొండ రెడ్ క్రాస్ సొసైటికి అందజేసినట్లు వారు తెలిపారు. గతంలో పలుమార్లు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మనం దానం చేసిన రక్తం ఎందరికో ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ డాక్టర్ శ్రీలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటి సభ్యులు, పరిశ్రమ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వాత్సల్య ఇన్సిట్యూట్‌లో వ్యక్తిత్వ వికాస శిక్షణ

### -విద్యార్థులు లక్ష్యాన్ని పెట్టుకొని సాధించేవరకు ప్రయత్నం చేయాలి

### -బి.కే.దిల్ రెడ్డి

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
భువనగిరి మండలం అనంతరంలో వాత్సల్య ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల శిక్షణలో భాగంగా శుక్రవారం వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, మెడిటేషన్ మీద శిక్షణ తరగతులను నిర్వహించారు. మౌంట్ అబూ నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.కే.దిల్ రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో లక్ష్యాన్ని పెట్టుకుని దానిని సాధించేందుకు ప్రయత్నం చేయాలని, మెడిటేషన్ చేయడం వలన మనలో మానసిక స్థిరత్వం వస్తుందని తెలిపారు. బ్రహ్మకుమారీస్ స్థానిక శాఖ ఇంచార్జ్ బి.కె నాగ లక్ష్మి విద్యార్థులకు మెడిటేషన్ సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇన్సి ట్యూషన్ సీఈఓ దరపల్లి ప్రవీణ్ కుమార్, ఎం.బాలేశ్వర్, బి.కే.రమేశ్వర్, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,, అధ్యాపకులు, విద్యార్థులు, శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, కృషి ఐటిఐ, పారామెడికల్ ఇన్సిట్యూట్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బస్వాపురం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

### -భూ నిర్వాసితులకు నష్ట పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించాలి

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో శుక్రవారం సీపీఎం భువనగిరి మండల 8వ మహాసభ కామ్రేడ్ పల్లెర్ల బిక్షపతి నగర్, కొల్లూరి పోచయ్య, బండారి యాదగిరి ప్రాంగణంలో పల్లెర్ల అంజయ్య, దయ్యాల లక్ష్మీ అధ్యక్షతన మహాసభ ప్రారంభ సూచికంగా సీనియర్ నాయకులు పొందాల మైసయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, అమరవీరులకు సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ మాట్లాడుతూ.. బస్వాపురం రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా రైతంగానికి సాగు నీరు అందించాలని కోరారు. వడపర్తి కత్వను వెడల్పు చేసి కత్వా ద్వారా భువనగిరి పెద్ద చెరువు, బీబీనగర్ చెరువులను నింపి జిల్లాలోని 9 మండలాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చ్శారు. రైతాంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, పీఎన్‌ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిల్వేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, పొందాల మైసయ్య, ఎల్లయల్ల, కొండాపురం యాదగిరి, చొక్క కుమారి, దయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా స్ఫూర్తితో అడి తమ ప్రతిభను ప్రదర్శించాలి: అర్‌సిఓ సంధ్య

*మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

విద్యార్థి దశలోనే వివిధ క్రీడలపై అసక్తి పెంచుకొని, క్రీడా స్ఫూర్తితో అడి తమ ప్రతిభను ప్రదర్శించుకోవాలని సమన్వయ అధికారిసంధ్య అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సమీపంలోని దామరచర్ల మహాత్మాజ్యో తిబాపూలే గురుకుల పాఠశాల/ కళాశాలలోగత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల జిల్లాస్థాయి బాలికల క్రీడా పోటీల్లో వివిధ విభాగాల్లో సత్తా చాటిన విజేతలకు బహుమతులను ఎంఇఓ బాలునాయక్, ప్రిన్సిపల్ ఉమాదేవి, తాజా మాజీ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరితో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా వారికి ఇష్టమైన క్రీడల్లో తర్ఫీదు ఇచ్చి మంచిక్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణచౌదరి(బాబి) మాట్లాడుతూ విద్యార్థులు జిల్లాలోనే కాకుండా జాతీయస్థాయిలో రాణించి గురుకుల పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తేవాలన్నారు. అనంతరం విజేతలకు ప్రతిభ, వ్యక్తి విభాగాల్లో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ నర్సింహ్మారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, లైబ్రేరియన్ జడ శ్రీనివాస్‌యాదవ్, వైస్ ప్రిన్సిపల్ సరిత, పిడి ఇందిరారెడ్డి, టిడబ్ల్యు అనూష, నాగలక్ష్మి, సరిత, పిఇటి శాంతి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## సునీత మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

*మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీకి చెందిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి, మాజీ సర్పంచ్, బోగవెల్లిసునీత మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బోగవెల్లి వెంకట రమణచౌదరి(బాబి) అధ్వర్యంలో శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలకు భారీ వితరణ ప్రకటించారు. ఫౌండేషన్ నుండి రెండు లక్షల విలువ గల టేబుల్స్, చైర్స్, రాక్స్‌తో పాటు లక్ష రూపాయల విలువ గల స్టడీ మెటీరియల్ గురుకుల ప్రాంతీయసమన్వయ అధికారి సంధ్యతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో పేదల సేవేలక్ష్యంగా నెలకొల్పిన ఫౌండేషన్ సేవలను విస్తృత పరిచి మెరుగైన సేవలందిస్తామన్నారు. విద్యా, వైద్యానికి ప్రాథమికనిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, పిడి ఇందిరారెడ్డి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, ఫౌండేషన్ చైర్మన్‌వెంకటరమణచౌదరి(బాబి)ని ఘనంగా సన్మానించారు.




## నిర్ధేశిత లక్ష్యాల మేరకు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి

### ...మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి

*త్రిపురారం,25అక్టోబర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ ప్రాధామ్యాలను గుర్తించి అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు నిర్ధేశిత లక్ష్యాలమేరకు పని చేయాలని మండల పత్ర్యేక అధికారి వందనపు శ్రీదేవి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శుక్రవారం మండలంలోని బెజ్జికల్ గ్రామాన్ని సందర్శించి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం,పల్లె ప్రకృతివనం,స్మశానవాటిక,డంపింగ్ యార్డు ,కంపోస్టు షెడ్,వన నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు ,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అదేవిదంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించి అక్కడ వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి మొక్కల నిర్వహణ తదితర అంశాలను ఏపివో శ్యామలను అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి గ్రామ పంచాయతీ విధిగా గడ్డికోత మిషన్ వినియోగించుకునేలా చూడాలన్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన లేబర్ బడ్జెట్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.జాబ్ కార్డు నవీకరణ ,రికార్డుల నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని , ఉపాధిహామీ పనులపై ఆరా తీశారు.ధాన్యం కొనుగోలు ఏర్పాటుపై సంబందిత శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ కేటాయించిన అన్ని కేంద్రాల అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఆమె వెంట ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి రాధిక, సాంకేతిక సహాయకులు కృష్ణ ,కిరణ్; క్షేత్ర సహాయకులు మేకల సైదులు,తదితరులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ ప్రభాతవార్త:*

కోదాడ డివిజన్ పరిధిలోని రైతులు తమ పరిధిలలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ సూర్యానారాయణ రైతులను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి బండపాలెం గ్రామాలలో కోదాడ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సంఘ చైర్మన్



శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నందున రైతులకు ఎలాంటి మోసాలు జరగవు అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్; పుల్లయ్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, కమతం వెంకటయ్య, సాయికుమార్, సీఈవో మంద వెంకటేశ్వర్లు, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పెండ్లిపాకల గ్రామంలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్లు

*కొండమల్లేపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:*



ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పెండ్లిపాకల గ్రామంలో ట్రైనీ కలెక్టర్లు పర్యటించి అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. గ్రామంలో చేపటిట్న అభివృద్ధి కార్యక్రమాలపై గురించి ట్రైనీ కలెక్టర్లకు దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పీడీ శేఖర్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే లాడ్జీ సీజ్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న లాడ్జీను సీజ్ చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ మేరకు సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పాతగుట్టలోని యాదాద్రి లాడ్జీ ఫ్యామిలీ రూమ్స్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారంతో తనిఖీలు చేయగా సమాచారం నిజమేనని నిర్ధారించి గత నెల 26వ తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు. దర్యాప్తు నివేదికలను ఆర్డీవోకు సమర్పించిన పరిశీలించి సీజ్ చేయడానికి ఆదేశించడంతో శుక్రవారం ఆర్డీవో ఉత్తర్వుల మేరకు సీజ్ చేశామని తెలియజేశారు.

## విద్యార్థుల నిరసన ర్యాలీ

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో టిఆర్‌వియస్‌పి తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ విద్యార్థుల నిరసన ర్యాలీకి ముఖ్య అతిథిగా తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదంర్శి అనంతుల మధు, టిఆర్‌వియస్‌పి అధ్యక్షులు బంటు సందీప్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్షిప్ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రికి మూసి మురికీ నీటిపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల విడుదల చేయటంలో లేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. వెంటనే పెండీగ్ స్కాలర్‌షీప్‌లు, ఫీజ్ రియంబర్స్‌మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని వారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరించడం సరైంది కాదని ప్రభుత్వ ఎనిర్లక్ష్యంగా వహిస్తే ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీఇబర్స్‌మెంట్స్ ఆధారపడి చదువుకుంటున్నారని. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులపై పెను భారం పడుతుంది అని చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్‌షిప్‌ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వియస్‌పి జిల్లా అధ్యక్షులు చమకూంరి మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ తరుణ్ పట్టణ అధ్యక్షులు సిలోజు గౌతమ్ పట్టణ ఉప అధ్యక్షులు చింతపల్లి వెంకటేష్ నాయకులు అఖిల్, సమీర్, కార్తీక్, ఉమేష్, మనోజ్, వినయ్, వాసు, గోపిక మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

**మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, భూపాల్‌రెడ్డిలపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల**

అడవిదేవులపల్లి మాజీ ఎంపిపి బాలాజీనాయక్, బిఆర్ఎస్ నాయకులు హాతీరాంనాయక్, మాజీ సర్పంచులు ప్రకాష్‌నాయక్, రవినాయక్‌లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానిక రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల నుండి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. నల్లగొండ జిల్లాలోఇసుక మాఫియా కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే నడుస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, గిరిజనతండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ నేతలు డిసిసిఅధ్యక్షుడు శంకర్‌నాయక్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే కాంగ్రెస్ నేతలకు తగిన




గుణపాఠంతప్పదన్నారు. దామరచర్ల మండలంలో భూ అక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్‌సోషల్ మీడియాలో ప్రచారం తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, పట్టణ ప్రధానకార్యదర్శి సాధినేని శ్రీనివాస్‌రావు,నాయకులు రవీందర్, పాపునాయక్, వినోద్‌నాయక్, ఫయాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు అక్టోబర్ 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలసా ్వమి ఆలయంలో, శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపా క రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్య ్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోలు సెంటర్‌ను తక్షణమే ప్రారంభించి పత్తి రైతులను ఆదుకోవాలి

తుంగతుర్తి 25 ప్రభాతవార్త



సిసిఐ కొనుగోలు సెంటర్లను తక్షణమే ఓపెన్ చేసి పత్తి రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపక్క అతివృష్టి అకాల వర్షాలతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని పత్తి రైతులకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ కొనుగోలు సెంటర్లను ఓపెన్ చేసి రైతులకు మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అకాల వర్షాలతో సరైన దిగుబడి రాకా పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఎంతో కొంత పండిన పంట అమ్ముదామంటే సిసిఐ కొనుగోలు లేక మధ్య దళారీల బారిన పడి పత్తి రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిసిఐని ఓపెన్ చేసే విధంగా అధికారులకు తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ మెంబర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

తుంగతుర్తి 25 ప్రభాతవార్త



తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యునిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్. తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామెల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్యాలగూడ వార్త

## నవంబర్ 1న జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

### సెక్రటరీ ఇందిరారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నవంబర్ 1న నల్లగొండ ఉమ్మడి జిల్లాస్థాయి బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక చేపడుతున్నట్లు అండర్-19 స్కూల్‌గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ ఇందిరారెడ్డి శుక్రవారం తెలిపారు. నల్లగొండ జిల్లా డిఐఈఓ ఆదేశానుసారం హాలియా పట్టణ కేంద్రంలోని శ్రీశ్లోకస్కూల్ పాఠశాలలో ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే సెలక్షన్లకు సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలకు చెందిన క్రీడాకారులు హాజరుకావాలని కోరారు. క్రీడాకారులు బోనాఫైడ్‌తో పాటు పదవ తరగతి మెమోతో హాజరుకావాల్సి ఉందిగా ఆమె కోరారు.

## రైతు సంక్షేమం కోసం పాటుపడుతాం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



రైతు సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం దామరచర్ల,మిర్యాలగూడ మండలాల పరిధిలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయ అధికారులు పంటనష్టం అంచనా వేసి రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సకాలంలో ప్రభుత్వానికి నివేదిక అందజేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు అధైర్యపడొద్దని, ఇది రైతు ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నను మేము ఎప్పుడూ అండగా నిలబడుతామన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, రైతులు, నాయకులున్నారు.

## ప్రత్యేక రైల్వే లైన్ ట్రయల్ రన్ పరిశీలన

మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

దామరచర్ల మండలం వీర్లపాలెంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైల్వే లైన్‌పై శుక్రవారం ట్రయల్‌రన్ ప్రారంభించారు. 4000 మెగావాట్ల అతిపెద్ద యాదాద్రిపవర్ ప్రాజెక్ట్‌లో ఎలాగైనా ఈ డిసెంబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభించేందుకు ప్రభుత్వంకృతనిశ్చయంతో పనులు వేగవంతంగా ప్రారంభించింది. రెండు ప్లాంట్లలో లైట్ అఫ్ ప్రారంభించగా ప్లాంట్ రన్ అయ్యేందుకు ముఖ్యంగా బొగ్గు అవసరం కావడంతోఅందుకోసం ప్రత్యేకంగా విష్ణుపురం జంక్షన్ నుండి వైటిపిఎస్ వరకు ప్రత్యేకంగా రైల్వే ట్రాక్ ఏర్పాటు చేశారు. గత నెలలోనే ట్రాక్ నిర్మాణ పనులు పూర్తి చేసివైటిపిఎస్‌కు అప్పగించనుండగా, పనుల్లో జాప్యం కారణంగా రైల్వే అధికారులు నేడు అన్ని పనులు పూర్తి చేసి ట్రయల్‌రన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్నిరైల్వే అధికారులతో పాటు, జెన్కో డైరెక్టర్ అజయ్ , ఎస్ఈ సమ్మయ్య తదితరులు ట్రయల్‌రన్ ప్రారంభించి పరిశీలించారు. నిర్దీత సమయంలోనే బొగ్గు నిల్వలను చేర్చిడిసెంబర్ నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసినట్లు జెన్కో అధికారులు పేర్కొంటున్నారు.



## కార్పోరేట్ హెయిర్ సెలూన్‌కు వ్యతిరేకంగా మున్సిపల్ చైర్మన్‌కు వినతి

నేరేడుచర్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్లలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న కార్పోరేట్ హెయిర్ సెలూన్‌ను వ్యతిరేకిస్తూ శుక్రవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ కార్పో రేట్ హెయిర్ సెలూన్‌కు అనుమతులిచ్చి అదే వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల పొట్ట కొట్టొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీను, నాగయ్య, లక్ష్మణ్, వీరస్వామి, ఉదయ్, రాంప్రసాద్, వెంకన్న, శివ, నాగరాజ్, సతీష్, టి.ఉపేందర్, కార్తీక్, నాగరాజు, వీరబాబు తదితరులు ఉన్నారు.



# పోలీస్ ఓపెన్ హౌస్

ప్రభాతవార్త, సూర్యాపేట :

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్‌ను కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఎఆర్



డియస్‌పి నరసింహా చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్, ఆర్ఐ నారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# అర్హులైన పేదలకు డబల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పంపిణి చేయాలి

## ..మల్లు నాగార్జునరెడ్డి

నూతనకల్,25అక్టోబర్,ప్రభాతవార్త:

గత ప్రభుత్వం నిర్మించి నిర్లక్ష్యంగా పంపిణి చేయకుండా ఉన్న డబల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలను గుర్తించి వెంటనే పంపిణి చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని చిల్పకుంట్లలో గత ప్రభుత్వం నిర్మించిన 32 డబల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే రాజకీయాలకు అతీతంగాఅర్హులైన పేద ప్రజలను గుర్తించి పంపిణి చేయాలన్నారు. ఈ విషయంలో జాపనయం చేస్తే సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పేదలను గుర్తించి తామే పంపిణి చేసి నివాసం ఉంచుతామని ప్రజా ప్రతినిధులు,అధికారులను హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని,ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ




కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటి సభ్యులు పులుసు సత్యం ,మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు లింగయ్య, బత్తుల తిరుమలేష్, కూసు సైదులు, బొజ్జ విజయ్ కుమార్, సందీప్, కామ పరమేష్,బొల్లెద్దు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో రేపుడిప్యూటీసీఎంపర్యన

## కలెక్టరేట్లో ఎస్బిఐ బ్రాంచ్ ప్రారంభించనున్న విక్రమార్క

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిది:

డిప్యూటీ చీఫ్ మినిస్టర్ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 27వ తేదిన ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఆరోజు ఉదయం 5.30గంటలకు హైద్రాబాద్ నుంచి బయలుదేరి ఖమ్మంలోని తన ప్రజా భవన్‌కు చేరుకుంటారు. ఉదయం9.45 గంటల నుంచి 10.45 గంటల వరకు ఐడిఓసిలో స్టేట్‌బ్యాంకు కలెక్టరేట్ బ్రాంచ్ ప్రారంభోత్సవంతోపాటు శ్రీశక్తి క్యాంటీన్ ఏర్పాటు, ఆ తర్వాత మహిళా సంఘాలతో సమీక్షలో పాల్గొంటారు. అనంతరం 11.15 నిమిషాలకు ఖమ్మం నుండి బయలుదేరి బోనకల్లు మండలం



తూటికుంట్ల వెళతారు. తూటికుంట్ల నుంచి రాపెల్‌రోడ్డుకు శంకుస్థాపన చేనస్తారు. మధ్యాహ్నం12గంటలకు కలకోట చేరుకొని కలకోట పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేయడంతో పాటు కలకోట నారాయణపురం బీటి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా గౌడ సోదరులకు కాటమయ్య కిట్స్ పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం ఒకటి ముప్పై గంటల నుంచి రెండు 15గంటల వరకు చిరునవ్వుల గ్రామంలో భట్టి విక్రమార్క ఉంటారు. అనంతరం రెండు 30గంటలకు చిరునవ్వుల నుంచి డబ్బాకుపల్లికి బిటి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 3.15గంటల నుంచి చిరుమర్రితో పాటు ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన వివిద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. చిరుమర్రి వెంకటాపురం బిటిరోడ్డుకు ఆయన శంకుస్థాపన చేస్తారు. మూడు 45గంటలకు ఖమ్మంకోదాడ ఆర్‌అండ్‌బి రోడ్డు నుంచి రాఘవపురానికి బిటిరోడ్డుకు ఆయన శంకుస్థాపన చేస్తారు. నాలుగు గంటలకు లక్ష్మీపురం చేరుకొని లక్ష్మీపురం వైపు బిటి రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా 4.45గంటలకు ఎడవల్లి గ్రామానికి చేరుకొని ఎడవల్లి కట్టకూరు గ్రామానికి బిటి రోడ్డు వేసేందుకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత 5.15గంటలకు మాధవపురం చేరుకొని మాధవపురంఎడవల్లికి వెళ్లే బిటి రోడ్డుకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. ఈ విధంగా డిప్యూటీ సీఎం ఈనెల 27వ తేది ఆదివారం ఖమ్మం, మదిర నియోజకవర్గాల్లో సుడిగాలి మాదిరిగా పర్యటన సాగనుంది.

# గ్రామాల్లో నిరంతరం పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి

పెద్దవూర, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



గ్రామాల్లో నిరంతరం పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం వెల్మగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ స్కూల్, పీపీవీ, ప్లాంటేషన్, శానిటేషన్, జడ్పీహెచ్‌ఎస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య వాతావరణం కలిప్ంచాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో సుధీర్ కుమార్, ఏపీవో యాట వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ ముంతాజ్, టెకి ్నకల్ అసిస్టెంట్ అంజి, ఫీల్ట్ అసిస్టెంట్ భరత్, ఆశావర్కర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సిస్టం కొరకు నిధులు, కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి బూర్గంపహాడ్ మండలంలోని పాండురంగాపురం నుంచి భద్రాచలం వరకు రైల్వేలైన్ ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కోదండ రామ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం దిశగా సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

## -తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తున్న దాని సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార యృక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఏపీఎం మైసయ్య, ముక్కలా అవిల్లమల్లు, పచ్చిపాల వెంకన్న, కోడి శ్రీశైలం, సాడం శ్రీను, కొనుగోలు కమిటీ సభ్యులు, వీవోఏ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు నిరుపేద గిరిజనులకు అందేలా చూడాలి

- జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరు బాగుంది
- ప్రశంసించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటన
- పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు

కొత్తగూడెం, అక్టోబర్ 25 – ప్రభాతవార్త:

అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతీ ఒక్కరికీ ఋఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరూ అభివృద్ధిలో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఆయన భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళ్ళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, ఆదివాసీ గిరిజన గ్రామాల్లోని గిరిజన కుటుంబాలకు రక్తహీనత నివారించేందుకు ఉపయోగప ్డుతుందని అన్నారు.అన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

## -బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా

*గుండాల ప్రభాతవార్త:*

ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైతే ప్రజాక్షేత్రంలో ఎండగగతామని బీజేపీ జిల్లా కోశాధికారి బుజ్జ సోమనర్సయ్య గుప్తా హెచ్చరించారు. శుక్రవారం ఆయన పార్టీ సభ్యత నమోదులో భాగంగా మండలంలోని నూనెగూడెం, తురకలషాపురం, పెద్దపడిశాల, మరిపడిగ, గంగాపురం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అధికారంలో రావడానికి కాంగ్రెస్ రైతులను మభ్యపెట్టి మోసపూర్తిమైన హామీలను ఇచ్చిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకకువెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోపు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులు పనిచేయాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. దేశ రక్షణ నిమిత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో చేపట్టే సంక్షేమ పథకాలను చూసి గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. సాంకేతిక కోరీల నడుమ అసంపూర్తిగా వదిలేసిన



రుణమాఫీ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి చేతులు దులుపుకోకుండా ఆరు కాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమన్న, గౌరీ శ్రీనివాస్ గుప్తా, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి పింగళి విజయరెడ్డి, బీజేవైఎం అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, నాయకులు సింగారం సోమరాజు, తోటకూరి శ్రీకాంత్, అవినాష్ రెడ్డి, పగడాల అంబదాసు, పరమేశ్వరి, రేణుక, కోడెల రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెండెం జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, జర్నలిస్టులు దుగ్యాల రవికుమార్, పత్తిపాటి ఆనంద్, పల్లె నరేష్ గౌడ్, పుట్ట ఆంజనేయులు, నాయకులు కందుకూరి బాలరాజ్, మడిగే వెంకటస్వామి, ఇమ్మడి సంతోష్, ఇమ్మడి అనిల్, బొల్లారం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులను చైతన్యం పర్చాలి

*పెద్దవూర, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*



జిల్లాలోని అన్ని మండలాలతో పాటు గ్రామాలల్లో కమిటీలు వేసి యాదవులను చైతన్య పర్చాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల కొండల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్ హాజరయ్యారు. ముచ్చర కొండల్ యాదవ్, లోడంగి గోవర్ధన్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా సోమరబోయిన సుధాకర్ యాదవ్‌తో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ సర్పంచ్‌లు వీరబోయిన వెంకటయ్య యాదవ్, మెండె సైదులు యాదవ్, రావుల శ్రీనివాస్ యాదవ్, నడ్డి లక్ష్మయ్య యాదవ్, రామాంజీ యాదవ్, వీరబోయిన వెంకటయ్య యాదవ్, జాల వెంకటయ్య యాదవ్, ముత్యాల్ యాదవ్, చింతల ఆంజనేయులు యాదవ్, మురళీ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమైనాయి, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి ఈసందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్యాబోధన, పరీక్షల నిర్వహణ విద్యాసంవత్సరం క్యాలెండర్ ప్రకారమే సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ాపేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కొడారి లతా మల్లేష్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సోన్నాయిల గణేష్ గురువారం రాత్రి మాదాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని మల్కాపూర్ గ్రామానికి చెందిన కొడారి లతా మల్లేష్ యాదవ్ పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికల్లో తన నూతన మేనిఫెస్టో ప్రకటించిన విధంగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. అతి చిన్న వయసులోనే గణేష్ మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోన్నాయిల శంకరయ్య, రఘు, నరసయ్య, ఆకుల బాలయ్య, తోడేటి వెంకటేశం, గోనె మధు, ఆనంద్ చారి, పిడుగు శ్రీను, మేకల లావణ్య, సిద్దయ్య, కరుణాకర్, గోపి, ఉపేంద్ర, పెంటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో మంత్రి కోమటిరెడ్డి సతీమణి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి సతీమణి కోమటిరెడ్డి సబితారెడ్డి శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం కుటుంబసభ్యులతో స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన కోమటిరెడ్డి సబితారెడ్డి ప్రధాన ఆలయంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ ఈఓ భాస్కర్ రావు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## తాండ్ర రవికుమార్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటాం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



హవల్దార్ ఆర్మోరర్ తాండ్ర రవికుమార్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ దేశ రక్షణలో భాగంగా 43 బెటాలియన్ హిమ ాచల్ ప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ఈనెల 21న అనారోగ్యంతో మృతిచెందారు. వారికి ఫోర్స్ తరపున గాడ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం పెద్దకర్మలో భాగంగా పారా మిలటరీ ఐటిబిపి తెలుగు జవాన్స్ తరపున 71 వేలు, ఖమ్మం సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్ 10,000, రిటైర్డ్ ఐటిబిటి బ్యాచ్ మేట్స్ తరపున 31 వేలు, భువనగిరి టౌన్ సిఐ 2,000 రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భువనగిరి టౌన్ సిఐ, ఎక్స్ సిఏపీఎఫ్ వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వీరవెల్లి గ్రామానికి చెందిన చిన్న బత్తిని రఫీల్ 65 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కు టుంబసభ్యులకు శుక్రవారం పీఎ సిఎస్ చందుపట్ల సంగం సభ్యుల డివిజెన్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మీ నర్సి ంహ్మారెడ్డి ఆధ్వర్యంలో 30వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్ రెడ్డి, నల్లలక్ష్మి, సంఘ సిబ్బంది, సీఈఓ దంతూరి నర్సింహ్మా, గాజరాజు సత్తయ్య, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*



గుండాల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోడపర్తి వెంకటేష్ మృతి చెందారు. అతని కుటుంబాన్ని గ్రామ యువకులు, భగత్ సింగ్ యూత్ అసోసియేషన్స్ బీసీ కాలనీ వారు మృతిని కుటుంబాన్ని పరామర్శించి రూ.11వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవుని బోయిన మల్లేష్, ఉపాధ్యక్షులు మేకల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి కోడపర్తి శేఖర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా దీపావళి టపాసులు అమ్మితే చర్యలు తప్పవు

### - అగ్నిమాపక అధికారి సుబ్బరాంరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త*

అనుమతులు లేకుండా దీపావళి టపాసులు అమ్మినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హుజూర్‌నగర్ అగ్నిమాపక అధికారి పి.సుబ్బరాంరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని అగ్నిమాపక కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ నుండి లైసెన్స్ పొందిన వ్యాపారులు మాత్రమే దీపావళి టపాసులు అమ్మాలన్నారు. మఠంపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల్లో అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు టపాసులు నిల్వ చేసి అమ్మకాలకు సిద్ధమైన విషయం మా దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హుజూర్‌నగర్ పట్టణంలో అనుమతులు పొందిన వారే అమ్మకాలు చేపట్టాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారములు అందిస్తాం

### - జువారీ ప్లాంట్ హెడ్ జి.ఎన్,బి.రావు

*మేళ్లచెరువు అక్టోబర్ 25 ప్రభాతవార్త*



మండలంంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం, శుక్రవారం జువారీ సిమెంట్స్ వారు పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్లాంట్ హెడ్ జి.ఎన్.బి.రావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారములు అందిస్తామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు అభివృద్ధి చెందాలంటే విద్యాభివృద్ధి అభివృద్ధి జరగాలని, విద్యాభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఒకరు విద్యాభివృద్ధికి శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఇటీవల పాఠశాలలో ప్రతి విద్యార్థికి స్కూల్ బ్యాగులు, పెన్నులు, పుస్తకములు, స్టీల్ బాక్సులు పూర్తి స్థాయిలో కిట్లు అందజేశామని గుర్తు చేశారు. విద్యార్థులకు ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జువారీ అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో పద్మ సింగ్ పాటిల్, కరణం యుగేంద్ర పిళ్లే,ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్, కె.రవీందర్‌రావు, పి.మధు, ఎం.హనుమంతరావు, ఎస్‌కె.రహీనాబేగం, వి.నాగేశ్వరరావు, బి.భాసకర్‌రావు, బాలాజీ, మదనమోహన గుప్త, అరుణకుమారి, చంద్రశేఖర్, రంగారావు, ఉపేందర్, శ్యాంకుమార్‌తోపాటు స్కూల్ కమిటి సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కెసి.గుప్తా వర్ధంతి

*నేరేడుచర్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కలవకుంట్ల కెసి.గుప్తా వర్ధంతి వేడుకలను శుక్రవారం నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో కెసి.గుప్తా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలు మాట్లాడుతూ అచంచలమైన ఆత్మ విశ్వాసం, సేవాభావంతో కెసి.గుప్తా స్థాపించిన వాసవి క్లబ్‌లు నేడు ప్రపంచ నలుమూలలా విస్తరించి నిరుపేదలకు కోట్లాది రూపాయల సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. కెసి.గుప్తాను ఆదర్శంగా తీసుకొని సేవలు మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, వాసవి, వనితాక్లబ్‌ల ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊటుకూరు నటరాజ్, గరిణె ప్రసాద్, పివిటి, పరమేశం, రాము, పుల్లయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా విలయ తాండవం ..

### - అదుపు తప్పిన ప్రజారోగ్యం - కొరవడిన ముందస్తు చర్యలు

### - అన్ని శాఖలదీ వైఫల్యమే

*చింతలపాలెం అక్టోబర్ 25 ప్రభాతవార్త*

చింతలపాలెం మండలకేంద్రంలో గత 20 రోజులుగా డయేరియా విలయతాండవం చేస్తుంది. ఒక వీధిలో ప్రారంభమైన డయేరియా రోజుకొగ్రామాన్ని చుట్టేసేలా తయారైంది. ఈనెల 16 నుండి శుక్రవారం వరకు 42 కేసులు నమోదు కాగా 27 మందికి చికిత్స చేయడంతో తగ్గిందని, 10 మందిని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశామని వారిలో 8 మంది రికవరీ అయ్యారని, మిగిలిన ఇద్దరు సూర్యాపేట ఆస్పత్రిలో మృతి చెందారని, ప్రస్తుతం 5 గురికి చికిత్స జరుగుతున్నట్లు మెడికల్ ఆఫీసర్ సచిన్ తెలిపారు. ఆదేశాలు వస్తే కానీ కదలని యంత్రాంగం.......గత కొన్ని రోజుల క్రితం మంత్రి దృష్టికి డయేరియా సమస్య ఎక్కువ అవుతుందని స్థానిక నాయకులు చెప్పినపుడు మంత్రి చొరవతో జిల్లా యంత్రాంగం కదిలింది.జిల్లా సంబందిత శాఖల అధికారులు కదిలారు. డయేరియా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రి అరకొర మందులతో అందజేస్తున్న వైద్యం మీద నమ్మకం కోల్పోయి ప్రైవేట్ దవాఖానాకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు......జడ్‌పి సీఈవో అప్పారావు చింతలపాలెం మండలంలో డయేరియా వ్యాది ప్రబలుతున్నందున జిల్లా కలెక్టర్ శుక్రవారం సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా మాట్లాడి అక్కడ పరిస్థితులు తెలుసుకొని డయేరియా నిర్మూలనకు నివేదిక ఏర్పాటు చేయమని తెలిపినట్లు సీఈవో తెలిపారు. డయేరియా వ్యాధి ప్రబలడానికి ముఖ్య కారణం నీరు కలుషితం అవ్వడమే అని సందేహంతో 36 బోర్ల నుండి నమూనాలు సేకరించామని సీఈవో అప్పారావు తెలిపారు.డయేరియ అదుపులోకి రావడానికి చర్యలు చేపడతాం... డిఎంహెచ్‌వో కోటాచలం మండలకేంద్రంలో డయేరియా అదుపులోకి వస్తుంది. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎంఈవో కార్యాలయాన్ని తాత్కాలిక ఆస్పత్రికి ఏర్పాటు చేయడంతో వైద్యచికిత్స కొనసాగుతుంది. అందరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే డయేరియా లక్షణాలు తగ్గుముఖం పడతాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో వ్యాది సోకినట్లు నిర్ధారణ కొంత మేర అయిందని తెలిపారు.ప్రతి ఒక్కరు కాచిన నీరు తాగాలి.... జిల్లా సర్వేలైన్స్ అధికారి షేక్ నాజియా గ్రామంలోని 15 బోర్లలో నీటిని సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపితే వచ్చిన నివేదికలో బోర్లలో నీరు కలుషితం అయిందని అందుకే డయేరియా ప్రబలుతుందని జిల్లా సర్వేలైన్స్ అధికారి షేక్ నాజియా తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీటిని గ్రామ ప్రజలకు అందేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో అందరు నీటిని కాచుకొని తాగాలని, ఒకటి లేదా రెండుసార్లు వాంతులు, విరోచనాలు అయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.






# మహా రుద్రాభిషేకం పూజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 27న నిర్వహించే మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. శుక్రవారం మహా రుద్రాభిషేకం జరిగే ఎన్ఎస్పీ క్యాంప్ ఆవరణలో నిర్వహణ ఏర్పాట్లను స్థానిక నిర్వహణ కమిటి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ మహా రుద్రా భిషేక పూజకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు చేయాలని సూచించారు. ఈ రుద్రాభిషేకానికి వచ్చే వాహనాలపార్కింగ్‌కు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి సభ్యులు గజ్జి ప్రభాకర్, పొలిశెట్టి నర్సింహారావు, ఒరుగంటి నాగేశ్వరరావు, ఎడ్ల విజయ్, గుండా శ్రీనివాస్, కీతా మల్లికార్జున్, సుధాకర్, కన్నెగుండ్ల అశోక్, మట్టపల్లి లక్ష్మినారాయణ, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బచ్చు రామారావు, బోనాల నారాయణరావు, స్వామి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాలు ఆదివారం మూసివేయాలి

### - మహా రుద్రాభిషేకం కార్యక్రమం ఉన్నందున సహకరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 27న ఆదివారం మున్సిపాల్టీ పరిధిలో ఉన్న అన్ని చికెన్, మటన్, చేపల, ఇతర మాంసం దుకాణాలను మూసివేయాలని మున్సిపల్ కమీషనర్ ఎస్‌కె.యాకూబ్ పాషా ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం రోజున ఎన్ఎస్పీ క్యాంప్ ఆవరణలో మహా రుద్రాభిషేకం పూజ కార్యక్రమం నిర్వహిస్తుండటం వల్ల కమిటి వారి విజ్ఞప్తి మేరకు ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పూజా కార్య క్రమానికి సహకరించాలని కోరారు.

# ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త*

ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 నుండి నవంబర్ 5 వరకు అన్ని ప్రాంతాల్లో నిర్వహించి విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఏర్పాటు చేయబడిన కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. నాడు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడుతూనే కార్మిక సంక్షేమం కోసం పని చేసిన ఏకైక సంఘం ఏఐటియుసి అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు 105వ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసిజిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, ఉపాధ్యక్షులు బంకూరి శ్యాంసుందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:
మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు మోత్కూరులో డిగ్రీ, డిపో ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మాజీ సర్పంచులు రాంపాక నాగయ్య, చేతరాశి అంజయ్య, స్థానిక నాయకులు కురిమిల్ల నరేష్, అర్ధ ప్రతాప్ రెడ్డి, గనగాని నర్సింహ్మా, కొంగరి మల్లేష్, పల్లెపంగా నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంకల్పంతో మూసీ ప్రక్షాళన: ఎమ్మెల్యే సామ్యేలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:
మురికి నీళ్లతో ప్రజలు ఎన్నాళ్ల జీవించాలని, ప్రభుత్వ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి తపనతో మూసీ ప్రక్షాళన చేపట్టారని, సంకల్పంతో చేసే ఏ పనైనా విజయవంతమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. శుక్రవారం మానాయికుంట బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ నదీ అనంత పద్మ నాభగిరి కొండల్లో పుట్టి హైదరాబాద్ మహానగరం నడిబొడ్డు నుంచి పారుతూ తన నియోజకవర్గం ఇరుకులపాడులో నీరు నిలువవుతుందన్నారు. మూసీనది కింద లక్షల ఎకరాలు సాగుతున్నాయని అన్నారు. మూసీ పునర్జీవం చేస్తే త్రాగునీరు, సాగునీటితో లక్షలాదిమంది ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూసీ రిజర్వు కార్పొరేషన్ సంస్థకు కేటాయించిన రూ.25వేల కోట్లు ఎమైనాయని ఆయన ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన చేస్తామనగానే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఎవరు అడ్డొచ్చిన మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని, దమ్ముంటే అడ్డుకోవాలని కేటీఆర్, హరీష్ రావుకు సవాల్ విసిరారు. కేసీఆర్ ఒక లక్ష రుణమాఫీ నాలుగు దఫాలుగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలు రూ.14వేల కోట్లతో రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకున్నారని పేర్కొన్నారు. ఎండిన బిక్కేటికి గోదావరి జలాలు అందించానని అన్నారు. మూసీ నదిపై చెక్ డ్యామ్‌లు నిర్మించేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈనెల 27న పునర్జీవన సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కడారి శ్రీశైలం, నాయకులు ఐటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, పాశం సత్యనారాయణ, కొమ్ము సత్యనారాయణ, లింగాల నర్సిరెడ్డి, బాలెంల విద్యాసాగర్, గూడెపు పాండు, బాలెంల సైదులు, తరాల శ్రీశైలం, మేడబోయిన శ్రీను, మార్త లింగమల్లు, కడారి శ్రీను, బైరెడ్డి సందీప్ రెడ్డి, మారిశెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:




స్థానిక పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో చైర్ పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా రోడ్డుపై దుమ్ముతో రాజన్నగూడెం ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, ప్రతి రోజు రోడ్డుపై దుమ్ము లేవకుండా నీరు పోయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

### మాల మహానాడు గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక

తిరుమలగిరి 25 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట సందీప్ మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, గంట యాకుబ్, చింతపల్లి శేఖర్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో నూతనంగా మాల మహానాడు కమిటీని శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడు మెడిద శీను, గ్రామశాఖ అధ్యక్షులు బలిక నాగేష్, ఉపాధ్యక్షులు గుండ్ల అశోక్, మెడిద శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మేడే శాంతయ్య, కార్యదర్శి గుండ్ల భాగ్యయ్య, కోశాధికారి బలిక రమేష్, కార్యవర్గ సభ్యులు మరియు మాల మహానాడు నాయకులు మేడే దావీద్, మెడిద సందీప్, మేడే ప్రిన్స్, యేసు, గుండ్ల ప్రశాంత్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## బిసిల సమిష్టి పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన

తిరుమలగిరి 25 ప్రభాతవార్త



సమగ్ర కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 జారీ చేసినందుకు మద్దతుగా తిరుమలగిరి పట్టణంలో పద్మశాలి భవనంలో శుక్రవారం నాడు వివిధ కుల సంఘాల, అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం సూర్యాపేట జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 28 నుండి ప్రారంభమయ్యే కులగణనను ప్రతి ఒక్కరు సహకరించి కులాల పేరు తప్పనిసరిగా చెప్పి కులం యొక్క ఆత్మ గౌరవాన్ని అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. కులగణన పట్ల రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలకు జనాబా ధమాషా ప్రకారం విద్యా, ఉదోగ, ఉపాధి, రాజకీయ, సామాజిక రంగాలలో అవకాశాలు లభించడం జరుగుతుందని అన్నారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ నుండి బిసిలోని కులాలను కులగణనపై చైతన్యపరచడం కోసం కులమే బలం, కులమే రక్ష, కులమే బలగం, అన్న నినాదంతో బస్సు యాత్ర చేసి ప్రజల్లో వర్గాల్లో చైతన్యం తీసుకోని రావడం జరుగుతుందని అన్నారు. ఈ కులగణన రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న గాని ఇంత వరకు కులగణన జరగలేదు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలో కులగణన చేస్తామని ప్రకటించినందుకు అన్ని కులాలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని మన కులాల లెక్కలు అధికారికంగా తెలియడం ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రకటించే సంక్షేమ ఫలాలు అందరికి దక్కడం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. కొత్తగట్టు మల్లయ్య, మహేశ్వరం జయచందర్, మొదెపు సురేందర్, కొండ సోమయ్య, చింతకింది సోమనారాయణ, మద్దూరి కృష్ణమూర్తి, దుస్సా రామ్మూర్తి, సుంకరి కిరణ్, వంగరి సోమకృష్ణ, జంపాల శోభన్, వెంగలి మధు, దేవులపల్లి గణేష్, ముద్దంగుల యాదగిరి, అంబటి మహేష్ గౌడ్, వీరబత్తిని మురళి, వీరబత్తిని మల్లయ్య, కోట రాములు, మద్దూరి రాములు, మద్దూరి శేఖర్, రామగిరి ఉపేందర్, సోమేష్, తరుణ్, ఎనగందుల రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సరస్వతమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

మోత్కూర్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనగాని అనిల్ కుమార్ గౌడ్ తల్లి ఇటీవల మరణించడంతో శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. సరస్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులు ఘనగాని నరహరి అనీలు ఆయన పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి, డాక్టర్ జి.లక్ష్మి నరసింహ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్, కార్పోరేటుల వెంకన్న, నరేందర్ రెడ్డి, భయాన్ని రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌ను యధావిధిగా కొనసాగించాలి

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మోత్కూర్ బీజేపీ పట్టణ కమిటీ పక్షాన సబ్ రిజిస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మోత్కూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మారిస్తే ఈ నాలుగు మండలాల ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉన్నదని, ఆదాయం పెరుగుటకు పక్కన ఉన్న తిరుమలగిరి మండలాన్ని ఈ ఆఫీసు పరిధిలోకి తెస్తే ప్రభుత్వం ఆశించే ఆదాయము సమకూరావచ్చు కాబట్టి ఈ కార్యాలయాన్ని ఎటువంటి పరిస్థితుల్లో కూడా మోత్కూర్ నుండి మార్చవద్దని, ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. ఒకవేళ మారిస్తే మాత్రం బీజేపీ పక్షాన ఉద్యమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరీ శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, తీగల శ్రీధర్, ఎడ్డరాం అన్న సత్యనారాయణ, విజయ్ రెడ్డి, నరుకుడు బిందెల శ్రీను పాల్గొన్నారు.

## నేర్లకంటి సత్తయ్య మృతికి సీపీఎం మండల కమిటీ సంతాపం

మోత్కూర్ ప్రభాతవార్త:
మోత్కూర్ మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన సీనియర్ వామపక్ష వాది కామ్రేడ్ నేర్లకంటి సత్తయ్య మృతికి సీపీఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ సంతాపం ప్రకటించి ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండి వామపక్ష బావాలు కలిగిన ఆయన ఎర్ర జెండా ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వారని, ఎన్నో ఒడుదొడుకులు వచ్చిన ధైర్యంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పైళ్ల రాంరెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాస్ రెడ్డి, పానుగుల రమేష్, మాంద్ర చంద్రయ్య, ఎన్నం వెంకట్ రెడ్డి, మెందు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో రసాభస

## - బీఆర్ఎస్- కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము : జనగామ జిల్లాకేంద్రంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఇరుపార్టీల మధ్య వాగ్వాదంతో కార్యక్రమం రసాభసగా మారింది. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, తోపాటు ఇరుపార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన తులం బంగారం ఎక్కడా అని ప్రశ్నించడంతో ఒక్కసారిగా సభా



ప్రాంగణంలో కాంగ్రెస్‌నాయకులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదాలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో ఇరుపార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎదుట ఒకరినొకరు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడంతో సభ ప్రాంగణం గందరగోళంగా తయారైంది. దీంతో కాంగ్రెస్‌నాయకులు గత ప్రభుత్వ విధానాలతోనే ఆర్థికలోటు ఏర్పడిందని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొద్దినెలల్లోనే రుణమాఫీతోపాటు పలు పథకాలను అమలు చేస్తుందని, అన్నిహామీలను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందని అంతలోనే తొందరపాటు ఎందుకని సమాధాన మిచ్చారు. ఇరుపార్టీల నాయకులు ఎదురెదురుగా వాగ్వాదాలకు దిగడంతో ఇరుపార్టీల నాయకులను ఎమ్మెల్యేతోపాటు ఇరుపార్టీల నాయకులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినకూడా వారు వినకపోవడంతో పోలీసులు చొరవతీసుకుని ఇరుపార్టీల నాయకులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసి సద్దుమణిగించారు. మొత్తానికి కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇరుపార్టీల నాయకుల ఆందోళన మధ్య లబ్ధిదారులకు చెక్కుల పంపిణీకార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సరైన పాటరాక బహిరంగ వేలంపాట వాయిదా

పాలకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అభిషేకం, వాహనపూజ సామాగ్రి మినహాయించి తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగుచేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం శుక్రవారం ఆర్‌జెసి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటయ్య, బొనగిరి అశోక్, ఓం ప్రకాష్, రమేష్ దేవాదాయ సిబ్బంది, టెండర్‌దారులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

పాలకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు జరుపుల బాలునాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ధరావత్ యాకు నాయక్ శుక్రవారం విలేరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు (శనివారం) ఉదయం 11గంటలకు పాలకుర్తి చౌరస్తాలో గిరిజన యువకుడు లకావత్ శ్రీను మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని శ్రీను కుటుంబానికి అండగా ఉందామన్నారు. ధర్నాకు మాజీమంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీలు మధుసూదనచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులు హాజరవుతారని, మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో బానోతు మహేందర్‌నాయక్, ధరావత్ బాలునాయక్, లావుడ్య దేవేందర్‌నాయక్, లకావత్ సుధాకర్‌నాయక్, బోడ గోవర్ధన్‌నాయక్, గుగులోతు వాసునాయక్, లావుడ్య నేపాల్‌నాయక్, లకావత్ వెంకటన నాయక్ పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల యాదిలో రక్తదాన శిబిరంపట్ల విశేష స్పందన

### - రక్త దాతలే ప్రాణదాతలు
### - డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



త్యాగానికి ప్రతీకైన రక్తదానం చేసే దాతలు అందరూ ప్రాణదాతలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం వెస్ట్‌జోన్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, జనగామ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, జనగామ రక్తనిధి సంయుక్త ఆధ్వర్యంలో జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని తానే స్వయంగా రక్తదానం చేసి శిబిరం ప్రారంభించారు. శిబిరంలో ఏసీపీ పార్థసారథి, జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, నర్మెట సీఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్ఐ హమీద్, స్థానిక ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు, శ్వేత పలువురు పోలీసు సిబ్బంది, యువజనులు, పౌరులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొని 221యూనిట్ల రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు స్థానిక ఏసీపీ పార్థసారథి అధ్యక్షత వహించగా స్టేషన్‌హౌస్ ఆఫీసర్ పి.దామోదర్‌రెడ్డి స్వాగతం తెలిపారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ 1960నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తు ఈసందర్భంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఒకరు రక్తదానం చేయడం వల్ల సుమారు ఐదుగురు అవసరార్థులను ఆదుకోవచ్చునని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులు ఉండడమే కాకుండా తద్వారా లభించే శారీరక ఫలితాల గురించి డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, కన్న పరశురాములు, జనగామ బ్లడ్‌బ్యాంక్ వైద్యాధికారులు డాక్టర్ పి.కరుణాకర్‌రాజు, ఎం.దివ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐలు భరత్, శ్వేత, హమీద్, రెడ్‌క్రాస్ లయన్స్‌క్లబ్ నాయకులు, పురప్రముఖులు కృష్ణజీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, శ్రీనివాస్‌రెడ్డి, లోకమంత్‌రెడ్డి, భైరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గురుకులలో ఇంగ్లీష్ జెఎల్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :

మైనార్టీ గురుకుల బాలికల కళాశాల స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన జూనియర్ కలెక్చరర్ (జెఎల్) – ఇంగ్లీష్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాల స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్-ఇంగ్లీష్ ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఎడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులోపు ఉండి బోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దరఖాస్తులను ఈనెల 30వ తేదిన సాయంత్రం 4.30గంటల లోపు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం రూం నెంబర్ ఎఫ్-25లో అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9951933034 / 9059679793 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం మన్‌పహాడ్, దేవునిగుట్ట తండా, తూర్పుతండా గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై ప్రారంభించఆరు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం కృషిచేస్తున్నారని, రైతుల బాగుకోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500లుబోనస్ ఇస్తుందన్నారు. ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండులక్షలు రుణమాఫీచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చిల్పూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :



చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామంలో భాస్కుల ఎల్లయ్య మరణించగా ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గద్దమీది సురేష్, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, సమ్మయ్య,ఇల్లందుల విజయ్, వెంకటస్వామి, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను గుర్తించి డీడీలు చెల్లించేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, మైక్రో ఇరిగేషన్ జిల్లా కో ఆర్డినేటర్లు, పతంజలి ఫుడ్ ఫీల్డ్ స్టాఫ్ హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలను పెంచడం రైతులకు ఒక మంచి అవకాశమని ఈ పంటలు వేసిన రైతులు ఎట్టి పరిస్థితులలో నష్టపోయేది ఉండదని అలాగే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయడం సులభమని పంట వచ్చిన తర్వాత కొంటారో లేదో అన్న అనుమానం అవసరం లేదని ప్రభుత్వం ముందే ఆయిల్ ఫామ్ తోటలు పండించిన రైతులతో ఒప్పందం కుదుర్చుకోని ధరను సైతం ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇదివరకే నల్గొండ జిల్లాలో 10,000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలను పండించడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు మరి కొంచెం కష్టపడి మరో 15000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పండిస్తే సంక్రాంతి నాటికి జిల్లాలో ఆయిల్ ఫామ్ పండిస్తే కంపెనీ ఎక్కడ పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అందువల్ల వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు నవంబర్ 10 లోగా గుర్తించడమే కాకుండా రైతుల ద్వారా డీడీలు చెల్లించేలా చూడాలని అన్నారు. వర్షకాలం కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం మందగించిందని ఈ నెల 26 తర్వాత ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా సన్న ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్‌ను నిజమైన రైతులకే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జనవరి 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల సన్న ధాన్యాలకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అందులో వెరైటీల వారిగా సన్న ధాన్యాన్ని కొనాలని చెప్పారు. ధాన్యం అమ్మిన రైతులకు పత్తి రైతులకు తక్షణమే వారి అకౌంట్‌లో డబ్బులు జయ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ విషయంలో వ్యవసాయ అధికారులు బాగా పనిచేయడం పట్ల ఆయన అభినందిస్తూ ఇంకా రుణమాఫీ కావాల్సిన రైతులకు రుణమాఫీ అయ్యే వరకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ విషయంలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, ట్రైనర్ సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.




# ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

**...మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో పలు ఫిర్యాదుల పరిశీలన**

**...మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు**

**...పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలగజేయాలి**

**...ఎస్పీ శరత్ చంద్ర పవార్**

చింతపల్లి,25అక్టోబర్,ప్రభాతవార్త:

ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అన్నారు.దేవరకొండ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి ఆయన హాజరై బాధితులనుంచి ఫిర్యాదులు స్వీకరించారు.అధికారులకు పలు సూచనలు చేశారు.చింతపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలు ఎస్పీని స్వయంగా కలిసి ధరఖాస్తులను అందజేశారు.తొలుత ఆయన పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది పనితీరు ,పరిసరాలు ,స్థితిగతులను గురించి ఎస్ఐ యాదయ్యను అడిగి తెలుసుకుని , రిసెప్షన్ , స్టేషర్ రైటర్, లాకప్,ఎస్‌హెచ్ఓ రూం తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ ,బాధితులకు తగు న్యాయం జరిగేలా పని చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం చేసేలా పోలీస్ సిబ్బంది పని చేయాలని , సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే తగు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలగజేసేలా పని చేయాలని అప్పుడే ప్రజల్లో పోలీస్‌శాఖపై నమ్మకం కలుగుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ పనులను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన ముగించాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో విశేష స్పందన లభించింది.జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో వారి సమస్యల పట్ల ముఖాముఖి మాట్లాడి పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.మారుమమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని, దీని కొరకు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌లలో మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ యాదయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# పరశురాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 25 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామంలో వట్టిపల్లి పరశురామ్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, సురేష్, సూర్యాపేట ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కేసిడి యాదవరెడ్డి, పత్తెపురం సుధాకర్, వంగాల దానయ్య, వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు షూ పంపిణీ చేసిన నవభారత్ యూత్

**-క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి**

**-కలెక్టర్ హనుమంతు కె జెండగే**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాతనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు



శుక్రవారం షూస్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. యూత్ సభ్యులు సేవా భావంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం శుభపరిణామమని, రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి నాగిరెడ్డి, డివైఎస్ఓ ధనంజనేయులు, కౌన్సిలర్ లక్ష్మి, ఎంఈఓ నాగవవర్ధన్ రెడ్డి, హెచ్‌ఎం లోకియా నాయక్, నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్, ఏపీడీ రమణ, యూత్ సభ్యులు అగ్రి అవినాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం కృషిః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 25:

గీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రోబిషిన్, ఎక్సైజ్ స్టేషన్ హాలియా, బీసీ కార్పోరేషన్ నల్లగొండ వారి అద్వర్యంలో సాగర్ నియోజకవర్గంలోని గౌడ్లకు 100 మందికి కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేసి అనంతరం మట్లాడుతూ గీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులచే తయారు చేయబడిన రక్షణ కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. గీత వృత్తి చేసే ఇతర కులాల వారికి కూడా



ఈకిట్లను అందజేస్తామని మొదటి విడతగా 100 కిట్లు అందజేస్తున్నామని నియోజకవర్గంలోని గీత కార్మికులకు అందరికి అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో రక్షణ కిట్లు లేక ప్రమాదవశాత్తు మృతి చెందిన వారు లేదా వైకల్యానికి గురైన వారు అనేక మంది ఉన్నారని వారిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం గీత కార్మికులను విస్మరించిందని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్‌లు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, ఎక్సైస్ సీఐ కల్పన, నాంపల్లి సీఐ సైదులు నాయకులు కాకునూరి నారాయణగౌడ్, భాస్కర్‌నాయక్,= కుందూరు వెంకట్‌రెడ్డి, కృష్ణానాయక్, కాసాని చంద్రశేఖర్, రాజాప్రసాద్, పిల్లి అంజనేయులు, గౌని రాజారమేష యాదవ్, వెంపటి శ్రీనివాస్, ఎస్.ఐ. సంపత్, జూపల్లి శ్రీనివాస్, అశోక్, నాగరాజు, సిబ్బంది కిరణ్‌కుమార్, నాగేందర్, జానకిరాములు, రమీం, వసంత, సుధాకర్, శ్రీను, జాహంగీర్, అనిల్, నాగేశ్వర్‌రావు, జానీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

